ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 112

బుధవారం 23 అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## న్యూజిలాండ్ బౌలర్లకి తిప్పలే..

పంత్, గిల్ ఆడతారు

రాహుల్‌పై నమ్మకముంది

అసిస్టెంట్ కోచ్ టెన్‌డష్కాటే



07

# ఉక్రెయిన్ సమస్యకు త్వరగా పరిష్కారం

**పుతిన్‌తో భేటీలో మోడీ అభిప్రాయం**



బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సమావేశం కోసం రష్యాలోని కజాన్ నగరం వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వివాదానికి వీలైనంత త్వరగా, శాంతియుత పరిష్కారానికి మద్దతు ఇస్తానని మోదీ పునరుద్ఘాటించారు.

న్యూఢిల్లీ,అక్టోబర్22 : శాంతి పునరుద్ధరణకు సహకారం అందించేందుకు భారత్ సదా సంసిద్ధంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రష్యా - ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణ అంశంపై నేను నిరంతరం మీతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాను. నేను గతంలో చెప్పినట్టుగా సమస్యలను శాంతియుత

మిగతా 2 లో

## బంగాళాఖాతంలో వాయుగుండంగా అల్పపీడనం

తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం

ఉభయ తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన



04

## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

కెటిఆర్ ఈఆర్సీ వద్దకు వెళ్లడం జోక్

ఫోన్ ట్యాపింగ్‌లో బండారం బయటకపడక తప్పదు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



06

## నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

హాజరవుతున్న సోనియా, రాహుల్, ఖర్గే...


నామినేషన్ కార్యక్రమానికి రేవంత్ రాక



04

## బుల్‌డోజర్ కూల్చివేతలపై మరోమారు సుప్రీం ఆగ్రహం

అక్రమ నిర్మాణాలు అయితే అభ్యంతరం లేదని వ్యాఖ్య



05

# సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

## నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న భారత్

### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ కూడా నూతన వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వస్తు, సేవల విభాగంలో అనేక దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారాలని భావిస్తోందన్నారు.**



న్యూఢిల్లీ రోమింగ్ న్యూస్ : కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న మంత్రి ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు. దేశీయంగా సమర్థతను పెంచుకోవడంతో పాటు.. బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకొనేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు సీతా రామన్ చెప్పారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాలను ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. 'చాలా మంది యువత డిగ్రీ

మిగతా 2 లో



## శాంతిభద్రతలపై వివేకంతో ఆలోచించండి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, రోమింగ్ న్యూస్ : రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో ఇకనైనా ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పడంపై

మిగతా 2 లో

## బీజేపీ ర్యాలీలో దుండగులు చేరారు

వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు.. ఎంపీ ఈటెల రాజేందర్ హెచ్చరిక



హైదరాబాద్ , రోమింగ్ న్యూస్ : ఎవరో దుండగులు తమ ర్యాలీలో చొరబడి కుట్ర చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా

మిగతా 2 లో

# ఎన్ఐసికి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యత

మూడేండ్ల పాటు నిర్వహణ బాధ్యత

పనితీరు బాగుంటే మరో రెండేళ్ల పెంపు

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కారు

ఈ నెల 29తో ముగియనున్న ప్రస్తుత సంస్థ గడువు

ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్




హైదరాబాద్ రోమింగ్ న్యూస్ : ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఎన్ఐసీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వ్యవసాయ భూముల లావాదేవీల అంశాన్ని మూడేండ్ల పాటు నిర్వహించాలని సూచించింది. పనితీరు

మిగతా 2 లో



## బుల్‌డోజర్లుకు అడ్డంగా నిలబడతా

బిఆర్ఎస్ నేతలవి తప్పుడు ఆరోపణలు

అంబర్‌పేటలో పర్యటించిన ఎంపి రఘునందన్

.. వివరాలు 2లో

సియోల్‌లో కొనసాగుతున్న

# మంత్రుల పర్యటన

హన్‌నది పునరుజ్జీవ ప్రాజెక్టు సందర్శన



.. వివరాలు 2లో

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం
23 అక్టోబర్
2024





# ఉక్రెయిన్ సమస్యకు త్వరగా పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

విధానంలో పరిష్కరించుకోవాలని మేము భావిస్తున్నాం. శాంతి, స్థిరత్వం స్థాపనకు మేము సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం. మా ప్రయత్నాలన్నీ మానవీయతకే ప్రాధాన్యత ఇస్తాయి. రాబోయే కాలంలో కూడా సాధ్యమైన అన్ని సహకారాలు అందించడానికి భారత్ సిద్ధంగా ఉంది' అని అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని మోదీ చెప్పారు. కాగా బ్రిక్స్ సదస్సుల్లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ ప్రస్తుతం కజాన్ సిటీలో ఉన్నారు. గత మూడు నెలల వ్యవధిలో తాను రెండవసారి రష్యాలో పర్యటించడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత మెరుగుపడతాయని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. 'మీ స్నేహానికి, సాదర స్వాగతానికి, ఆతిథ్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బ్రిక్స్ సదస్సు కోసం కజాన్ వంటి సుందరమైన నగరాన్ని సందర్శించే అవకాశం అవకాశం లభించడం పట్ల సంతోషంగా ఉంది. కజాన్ నగరంలో భారత కొత్త కాన్సులేట్ ప్రారంభం కావడంతో సంబంధాలు మరింత బలపేతం అవుతాయి' అని పుతిన్‌తో మోదీ అన్నారు.






# సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

మొదటి పేజీ తరువాయి

పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికి మధ్య వ్యత్యాసం ఉందని వారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధ వంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది' అని ఆర్థిక మంత్రి అన్నారు. యూన్ఫి÷డ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. భారత్ ఎ÷-లాస్టిక్ కార్డుల నుంచి క్యూఆర్ కోడ్‌కు వేగంగా మారినట్లు ఆమె తెలిపారు. చిరు దుకాణాలు, కూరగాయల కోసం కూడా దీనిని వినియోగిస్తున్నామన్నారు. ఫలితంగా చెల్లింపులు మరింత పారదర్శకంగా మారాయని, నగదుపై ఆధారపడటం తగ్గిందన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనం వైపు వేగంగా మారుతోందన్నారు.

# ఎన్ఐసికి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యత

మొదటి పేజీ తరువాయి

బాగుంటే మరో రెండేండ్లు పెంచుతామని ఉత్తర్వుల్లో వివరించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. నిర్వహణ బాధ్యతను టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించింది. వ్యవసాయ భూముల అమ్మకం, కొనుగోళ్లు అన్నీ ధరని పోర్టల్ ద్వారానే కొనసాగుతున్నాయి. ఈ పోర్టల్ లో ప్రస్తుతం 35 రకాల మాడ్యుల్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి సమస్యకు ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజులను ధరణి పోర్టల్ ఆన్?లైన్?లోనే వసూలవుతున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి ఒక్కో అప్లికేషన్‌కు వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇప్పటి దాకా మొత్తం సుమారు 40 లక్షల లావాదేవీలు అయినట్లు సమాచారం.

ప్రాథమిక సమాచారం నమోదులో జరిగిన అలసత్వం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎప్పుడో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూములకు, గతంలో అమ్మినవాళ్ల పేర్లు రావడం, కొన్నిచోట్ల పట్టా భూములు ప్రభుత్వ, అసైన్డ్? భూములుగా నమోదవడం గమనార్హం. విస్తీర్ణంలో హెచ్చు, తగ్గులు.. పట్టాభూమి అయినప్పటికీ నిషేధిత జాబితాలో ఉండటం కూడా సమస్యాత్మకంగా మారింది. పేర్లు తప్పుగా నమోదు కావడం, కొందరు భూములు అసలు ధరణిలోనే నమోదు గాకపోవడం గమనార్హం.

ఈ నేపథ్యంలో గ్రామాల్లో భూ వివాదాలు పెరిగిపోయాయి. వాటిని పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ ను సమూలంగా ప్రక్షాళన చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధికారంలోకి రాగానే ధరణి ప్రక్షాళన కోసం సబ్ కమిటీ వేసి విచారణ చేపట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ పీటర్ అడ్వొకేట్ సునీల్, మాజీడిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ సహా సీసీఎల్ఏ మెంబర్ కన్వీనర్ ధరణీ కమిటీలో సభ్యులు. ధరణీ సమస్యలు, పరిష్కారాలపై ఈ కమిటీ అధ్యయనం చేసింది.

ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను ఎన్ఐసీకి అప్పగిస్తున్న నేపథ్యంలో ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్ నిర్వహించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ సమావేశానికి ప్రస్తుతం పోర్టల్ నిర్వహిస్తున్న టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధులతో పాటు, నూతనంగా బాధ్యతలు నిర్వర్తించనున్న ఎన్ఐసీ అధికారులు, సాంకేతిక నిపుణులు, తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ అధికారులు హాజరు కావాలని పేర్కొన్నది. ఆ రోజు ఉదయం 11 గంటలకు సచివాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని రూం నంబర్ 22లో ఈ జాయింట్ మీటింగ్ ఉంటుందని వివరించింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి బదలాయించనున్నారు. నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎన్ఐసీకి సహకరిస్తారని

రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. మరోవైపు ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడింది. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు పక్రియను సర్కార్ ఇటీవల పూర్తిచేసింది. ఇక పేరు మార్పు మారిస్తే పక్రియ పూర్తవుతుంది. ధరణి పోర్టలల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ ద్వారా దాదాపు పరిష్కరించారు. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలి పోయినట్లు సంబంధిత వర్గాల సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ధరణి సమస్యలకు చరమగీతం పాడాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ సమస్యలపై ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చేత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయించారు. అందులో సేకరించిన విషయాలన్నింటినీ క్రోడీకరించి కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. క్షేత్రస్థాయిలో భూ సమస్యల అధ్యయానికి రాష్ట్రంలో రెండు మండలాలను ఎంపిక చేసింది. అందులో ఒకటి నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి మండలం. ఇక రెండోది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం. నిర్ణీత కాలంలో భూ సమస్యలను పరిష్కరించి ఇక్కడ వచ్చిన ఫలితాల ద్వారా ఇదే నమూనాను రాష్ట్రమంతటా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# శాంతిభద్రతలపై వివేకంతో ఆలోచించండి

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని కొన్ని నెలల నుంచి జనం ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు అదే విషయాన్ని స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఆవేదనతో చెబుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అదుపు తప్పిన లా అండ్ ఆర్డర్ పరిస్థితి చూస్తుంటే ఆందోళన కలుగుతోందని అన్నారు. రాష్ట్రానికి హోంమంత్రి లేకపోవటం, పోలీసులు రాజకీయ వ్యవహారాల్లో బిజీగా ఉండటంతోనే ఈ సమస్య తలెత్తిందని అభిప్రాయపడ్డారు. ఇకనైనా శాంతి భద్రతలు కాపాడే విషయంలో ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని కేటీఆర్ కోరారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో సమర్థవంతమైన పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారని.. వారి పని వారిని చేసుకొనిస్తే శాంతి భద్రతలు, రాష్ట్రంలో సామరస్యాన్ని కాపాడగలుగుతారని అన్నారు.

# బీజేపీ ర్యాలీలో దుండగులు చేరారు

మొదటి పేజీ తరువాయి

సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించాం. భాజపా కార్యకర్తల ముసుగులో కొందరు చేరి రాళ్లు, చెప్పులు విసిరారు. పారిపోతున్న వారిని పట్టుకుని మరీ పోలీసులు చితకబాదారు. కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని మాత్రమే కాంక్షిస్తుంది. ప్రతీకారం అనేది మా పార్టీలో ఉండదు. కాంగ్రెస్ పార్టీ పేరుకే లౌకికవాదం కానీ.. మతోన్మాదులను ప్రోత్సహిస్తోంది.కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్‌లో అనేక సందర్భాల్లో బాంబులు పేలాయి. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు.కేంద్రంలో మోదీ సర్కార్ వచ్చాక ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతోందని ఈటల అన్నారు. రాష్ట్రంలో ఆలయాలపై దాడులు, విగ్రహాల విధ్వంసం జరుగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశామని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ దాడుల వెనుక ఎవరున్నారో బయటపెట్టలేదని.. ఎవరు ఎందుకు దాడి చేశారో చెప్పలేదన్నారు. ముత్యాలమ్మ ఆలయంలో దాడి చేసిన వారు పక్కనే హోటల్‌లో ఉన్నావారని స్థానికులు చెబుతు న్నారన్నారు. హిందువులు జరిపిన ర్యాలీలో బయటవారు కావాలని చేసిన పనికి భక్తులను చితకబాదారని మండిపడ్డారు. ప్రజలను కొట్టిన పోలీసులకే ప్రమోషన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని.. దీంతో తమపై కూడా హత్యాయత్నం కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ సమాజంలో శాంతిని కాంక్షిస్తోందని .. ప్రతీకారం తీర్చుకునే ప్రయత్నం చేయడంలేదని స్పష్టం చేశారు. సీఎంకు తమపై ఎందుకంత ద్వేశభావం కలిగి ఉన్నారని ప్రశ్నించారు. ఆలయాలపై దాడులు చేసిన వారిని పట్టుకోరంటూ మండిపడ్డారు. సీఎంలను మార్చేందుకు మతకలహాలు సృష్టించిన నీచ చరిత్ర కాంగ్రెస్ ది అంటూ విరుచుకుపడ్డారు. మర్రి చెన్నారెడ్డిని దించాలని మతకలహాలు సృష్టించారని.. వందల మంది శవాలపై రాజకీయాలు చేసే పార్టీ కాంగ్రెస్ అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నాడు అనేక ప్రాంతాల్లో బాంబులు పేలాయని గుర్తుచేశారు. మోదీ ప్రధాని అయిన అనంతరం ఉగ్రవాదంపై ఉక్కుపాదం

మోపుతామని చెబుతూ ఇలాంటి ఘటనల పీక నొక్కారన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో శాంతి నెలకొల్పిన పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. ఆలయాలపై దాడులు చేస్తున్న వారిని వదిలిపెట్టి.. శాంతియుత ర్యాలీ నిర్వహించిన తమపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రెచ్చగొట్టే వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. ఎంఐఎం పార్టీ కోసం కాకుండా ప్రజాపాలనపై దృష్టి సారించాలని హితువుపలికారు. రక్తపాతాన్ని ఏ మత పెద్దలు ప్రోత్సహించరన్నారు. ఇప్పటికైనా తమపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కేసీఆర్ హయాంలో హక్కులను కాలరాశారని.. పోలీసులతో అణిచి వేస్తే అన్ని సమస్యలు పరిష్కారం కావని ఎంపీ ఈటల రాజేందర్ వెల్లడించారు.

# అమిత్‌షాకు శుభాకాంక్షల వెల్లువ

### 62వ ఏట అడుగిడిన హోంమంత్రి

### మోడీతో విడదీయరాని బంధం ఏర్పాటు

న్యూఢిల్లీ,అక్టోబర్22 : బీజేపీ అపర చాణక్యుడిగాకేంద్ర హోంమంత్రి అమిత్ షా 60వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను అభినందిస్తూ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని మోడీ అమిత్ షా బంధం కారణంగా ప్రతి ఒక్కొ అభినందనలు తెలుపుతున్నారు. గుజరాత్‌కు చెందిన అమిత్ షా 1964 అక్టోబర్ 22న ముంబైలో జన్మించారు. అతను గుజరాతీ వ్యాపారి కుటుంబానికి చెందినవాడు. షా మెహసానాలో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత బయోకెమిస్ట్రీ చదవడానికి అహ్మదాబాద్ వచ్చాడు. షా ఇక్కడ నుండి బయోకెమిస్ట్రీలో డిగ్రీ పూర్తి చేసాడు. అతని వ్యాపారంలో తన తండ్రికి కూడా సహాయం చేశాడు. అహ్మదాబాద్‌లోని సహకార బ్యాంకుల్లో స్టాక్ బ్రోకర్‌గా కూడా పనిచేశాడు. అది 1995, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 182 స్థానాలకు గాను 121 స్థానాలను బీజేపీ గెలుచుకుంది. ఈ విజయంలో పార్టీ కార్యదర్శి నరేంద్ర మోదీ అవిశ్రాంత కృషికి ప్రతిఫలం లభించింది. సీనియర్ నేత కేశుభాయ్ పటేల్ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి పదవికి మరో పోటీదారు శంకర్ సింగ్ వాఘేలా ఈ నిర్ణయం నచ్చలేదు. ఎమ్మెల్యేల నుంచి భారీ మద్దతు ఉన్నప్పటికీ సీఎం, ఉప ముఖ్యమంత్రి కాలేకపోయారు. వాఘేలా తిరుగుబాటు చేశారు. పరిస్థితి చేయి దాటిపోవడంతో బీజేపీ కేంద్ర నాయకత్వం రంగంలోకి దిగింది. 1995లో నరేంద్రమోడీని గుజరాత్ నుంచి ఢిల్లీకి రీకాల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో, పార్టీ హైకమాండ్ నుండి చాలా మంది సహచరుల వరకు అందరూ నరేంద్ర మోడీని విడిచిపెట్టినప్పటికీ, ఒక వ్యక్తి ఎల్లప్పుడూ ఆయనతో ఉన్నారు.. అయనే అమిత్ షా. అక్కడి నుంచి వారి స్నేహం మరింతగా పెరిగింది. సోహ్రాబుద్దీన్ బూటకపు ఎన్‌కౌంటర్ ఆరోపణల కారణంగా 2010లో అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. 2010 జూలై 25న సీబీఐ అరెస్టు చేసింది. దాదాపు మూడు నెలల పాటు జైలులో ఉండాల్సి వచ్చింది. షా జైలుకు వెళ్ళిన తరువాత, మోదీ అతనిని జైలు నుండి బయటకు తీసుకురావడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో షా కుటుంబానికి మోదీ అండగా నిలిచారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా అమిత్ షా గుజరాత్‌లో అడుగుపెట్టకుండా నిషేధం విధించారు. అయితే ఈ కేసులో అమిత్ షాకు క్లీన్ చిట్ లభించింది. ఈ రెండు ఘటనలు మోదీ, షా మధ్య స్నేహం బంధం బలపడింది. అప్పటినుంచి మోడీ సిఎం కావడంతో ఇక తిరుగులేకుండా పోయింది. ఇద్దరి మధ్య బంధం బలోపేతం అయ్యింది. గుజరాత్ నుంచి కేంద్రానికి ఇద్దరూ దిగుమతి అయ్యారు. మోడీతోపాటే కేబినేట్‌లో షా చోటు దక్కించుకున్నారు.

# సౌమ్యనాథ ఆలయం బహు ప్రాచుర్యం

### ఇక్కడి ఆలయం చేపపై అనేక కథనాలు

### కలియుగాంతానికి ఇదే ముఖ్యమని ప్రచారం

రాజంపేట,అక్టోబర్22 : యుగాంతం గురించి బ్రహ్మంగారు కాలజ్ఞానంలో తెలుపుతుంది. మరి కొన్ని పురాణాలూ యుగాంతం గురించి చెబుతూనే వచ్చాయి. ఐతే యుగంతాం గురించి సౌమ్యనాథ స్వామి ఆలయంలోని చేప కూడా చెబుతుంది. స్వామివారి ఆలయంలో అంతర్ భాగంలో పైన ఒక రాతిపై చేప ఆకారాన్ని శిల్పంగా చెక్కారు. అక్కడ మత్స్య ఆకారాన్ని చెక్కడానికి పెద్ద చరిత్ర ఉంది. అక్కడి వేద పండితులు చెప్పే విషయాల ప్రకారం భవిష్యత్తులో భారీ వరదలతో ఈ ఆలయంలో లోపలికి నీరు చేరుకుంటుందని, ఆ నీరు ఈ చేపని తాకిన వెంటనే ఆ చేపకి ప్రాణం వచ్చి నీటిలో ఈదుతుందని పురాణాలు చెబుతున్నాయని వేదపండితులు అంటున్నారు. అప్పుడు ఈ కలియుగం అంతం అవుతుందని స్థల పురాణం చెప్తోందని అంటున్నారు. ఇంతకీ చేపకు జీవం వస్తుందా కలియుగం అంతం అవుతుందా అనేది శాస్త్రీయం. ఇది ఏమైనా కలియుగ అంతంపై అనేక పురాణాలు ఉన్నాయి అందులో ఇది ఒకటి. ఇదంతా అటుంచితే అన్నమయ్య జిల్లా నందలూరు మండల కేంద్రంలో సౌమ్యనాథస్వామి దేవాలయానికి బాగా ప్రాశస్త్యం ఉంది. 11వ శతాబ్దానికి చెందిన ఈ పురాతన దేవాలయం 10 ఎకరాల విస్తీర్ణం కలిగి 108 స్తంభాలతో నిర్మించబడింది. ఈ దేవాలయంలో 108 ప్రదక్షిణలు చేసి స్వామి వారిని మొక్కుకుంటే కోరిన కోర్కెలు తీరుస్తాడని భక్తుల విశ్వాసం. సౌమ్యనాథ స్వామి ఆలయానికి విశేష చరిత్ర ఉంది. ఈ ఆలయం స్థానిక ఇతిహాసాలు మరియు ఈ ప్రాంతంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలతో ముడిపడి ఉంది. ఆలయ వాస్తుకళకు ఆదరణ పొందిన చోళ రాజవంశ పాలనలో ఈ ఆలయం నిర్మించబడిందని నమ్ముతారు. శతాబ్దాలుగా ఈ ఆలయం విష్ణు భక్తులకు అతి ముఖ్యమైన ప్రదేశం. స్వామ్యనాథస్వామి ఆలయ నిర్మాణమే ఒక అద్భుతం సౌమ్యనాథుని గర్భగుడిలో ఎలాంటి దీపం లేకపోయినా మూలవిరాట్టు ఉదయం నుండి సాయంత్రం వరకు దేదీప్యమానంగా వెలుగొందే విధంగా ఆలయ నిర్మాణం జరగడం ఇక్కడ ప్రత్యేకత. ఆలయంలో కొన్ని శాసనాలపై సూర్య చంద్ర చిహ్నాలు ఉన్నాయి. ఆలయ కుడ్యాలపై మత్స్య, సింహ తదితర చిహ్నాలు ఉన్నాయి. ఆలయంలోని శిల్ప కలలకు ఎంతో పురాతన చరిత్ర దాగి ఉంది. అంతే కాదు కలియుగం అంతానికి చేపకు సంబంధం కూడా ఉందంటారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం
23 అక్టోబర్
2024





# కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డికి అవార్డులే....అవార్డులు







హైదరాబాద్, 22 అక్టోబర్ 22(రోమింగ్ న్యూస్): తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో జరిగిన మహాత్మా గాంధీ జయంతి మరియు అంతర్జాతీయ అహింసా దినోత్సవ ముగింపు వేడుకలో, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ దిల్సుఖ్‌నగర్ హైదరాబాదు గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్, తెలంగాణ గ్రీన్ అంబాసిడర్, TRSMA రాష్ట్ర సలహాదారు, మరియు పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు గారైన విద్య రత్న డాక్టర్ లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారికి మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024 మరియు సావా రత్న పురస్కార్ 2024 ను ప్రదానం చేయడం జరిగింది. డాక్టర్ గోపాల్ రెడ్డి గారు, గత 30 ఏళ్లకు పైగా విద్యా రంగంలో మరియు పర్యావరణ పరిరక్షణలో సమాజానికి విశేష సేవలందించారు. ముఖ్యంగా అహింస, శాంతి మరియు విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో, పేద ప్రజలకు విద్యా అవకాశాలు కల్పించడంలో ఆయన చేసిన కృషి గుర్తింపు పొందింది. ఈ విశేష కృషికి గాను ఆయనకు ఈ గ్లోబల్ పీస్ అవార్డు అందించడం ఒక గర్వకారణం. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా డాక్టర్ బండా ప్రకాశ్ (ఎక్స్ ఎంపీ మరియు తెలంగాణ చైర్మన్), ఎం.ఎల్.సి. బొగ్గరపు దయానంద్, న్యాయమూర్తి ఆర్. చంద్ర కుమార్, TRSMA రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ మరియు వివిధ రంగాలలో సేవలందించిన జాతీయ పురస్కార గ్రహీతలు పాల్గొన్నారు. డాక్టర్ గోపాల్ రెడ్డి గారి సేవలు, నిస్వార్థంగా సమాజానికి చేసిన కృషి, విద్యా రంగంలో ఆవిష్కరణలు, మరియు పర్యావరణ పరిరక్షణకు చేసిన కృషికి ఈ అవార్డులు పెద్ద స్ఫూర్తి.

# ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత



శ్రీశైలం, అక్టోబర్ 22 ( రోమింగ్ న్యూస్ ) శ్రీశైలం నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ యందు డి టైప్ క్వార్టర్స్ నందు ఉన్నటువంటి ఖాళీ స్థలమును శివమ్మ అనే మహిళ నాయకురాలు రోడ్డు మార్గం నందు ఉన్న ఖాళీ స్థలమును ఆక్రమించి రోడ్డు దారి కూడా వదలకుండా ఆక్రమించినది .అక్కడ ఉన్నవారు శివమ్మను దారిని కూడా ఆక్రమించినందువలన ఆమెను అడగగ మీరు ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి, అని గొడవ పడినది. ఈ విషయంను కాలనీవాసులు వెంకటలక్ష్మి ,సుజాత, బేబీ, సులోచన ,రాజేశ్వరి ఇంకా కొంతమంది అక్కడ మహిళలు ఎమ్మార్వో కు వినతి పత్రము అందజేయడం అయినది. ఎమ్మార్వో స్పందించి పోలీసులకు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి తెలియజేసి న్యాయం చేయగలరని తెలియజేసినాడు.

# ఇసుకలో దళారీ రాజ్యం

## నిర్మాణాలపై ఇసుక ధరల ప్రభావం

## అడిగినంత ఇవ్వనిదే కదలని లారీలు

## రీచ్ నుంచి నగరానికి చేరే వరకు తడిసి మోపెడు



కరీంనగర్,అక్టోబర్ 22 : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా...తెలంగాణలో ఇసుక విధానంలో మార్పు రాలేదు. దోచుకున్నవాడికి దోచుకున్నంత అన్న చందంగా ఇసుకను ఎత్తి పోస్తున్నారు. రీచ్ మొదలు ఎత్తి అమ్మనే వరకు వివిధ స్టేజీల్లో దళారులు దందాలు సాగిస్తున్నారు. అందినకాడికి దోచుకుంటున్నారు. దీంతో కొనుగోలు దారుపై భారం పెరుగుతోంది. నిర్మాణ రంగంపైనా ప్రభావం పడుతోంది. మరోవైపు ఇసుకరీచ్‌ల వద్ద కాంట్రాక్టర్‌లు లారీల నుంచి అధికంగా వసూలు చేస్తున్నారు. అక్కడ పనిచేసే పిఓలు సైతం ముక్కుపిండి మరీ వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో లారీకి ఇసుకను ఎత్తడానికి అదనంగా రూ.6 వేలు లారీల

యజమానులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల ఇసుకను అధిక ధరకు అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక, సిమెంట్ ధరలతో నిర్మాణ ధరల్లో కూడా భారీ పెరుగుదల కనిపిస్తోంది. దీంతో రియల్ ఎస్టేట్ రంగంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇసుకలో తలా ఓ చేయి వేసి దోచుకోవడంతో కొనుగోలు ధర రెట్టింపు అవుతోంది. ఇప్పటికే ఈ విషయమై టిజిఎండిసి అధికారులకు ఫిర్యాదు చేశామని వారు పేర్కొంటున్నారు. అయితే అక్రమాలపై ఫిర్యాదులు అందినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇసుక రీచ్‌ల వద్ద జరిగే దోపిడీతో తాము ఇబ్బందులు పడుతున్నామని లారీల యజమానులు వాపోతున్నారు. భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలలో ఈ దందా అధికంగా జరుగుతుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక కోసం లారీల యజమానులు ఇసుక డిడిలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తారు. 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ. 14,400లు, 32 టన్నుల ఇసుకకు రూ.13,100లు, 26 టన్నుల ఇసుకకు రూ.11,500లను లారీల యజమానులు చెల్లిస్తారు. అయితే ఇసుక డిడిలను కొనుగోలు చేసినప్పుడు ఏ రీచ్‌కు వెళ్లాలన్నది టిజిఎండిసి ఆ డిడిల్లో సూచిస్తుంది. ఆ డిడిలను తీసుకొని ఇసుక రీచ్‌ల వద్దకు లారీల యజమానులు వెళ్లినప్పుడు అక్కడ అదనంగా రూ.6 నుంచి రూ. 10 వేలు చెల్లిస్తేనే లారీల్లోకి ఇసుకను ఎత్తడం విశేషం. ఇలా అదనంగా డబ్బులను వసూళ్లు చేయడంతో ఒక్కో లారీ ఇసుకకు రీచ్‌ల నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడానికి డీజిల్‌తో కలిపి రూ.25 నుంచి రూ.30 వేలు ఖర్చు అవుతుందని దీనివల్ల ఎక్కువ ధరకు ఇసుకను అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇదంతా నిర్మాణ ఖరు ్చ పెరగడానికి కారణం అవుతోంది. దీంతోపాటు భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలతో పాటు మరికొన్ని రీచ్‌ల్లో కాంట్రాక్టర్‌లు, పిఓలు ఎక్స్‌ట్రా బకెట్ పేరుతో ఒక్కో బకెట్‌కు రూ.2 వేలు తీసుకుంటున్నారని, ఇది వద్దంటే ఇసుకను లారీల్లో వేయడానికి వారు ముందుకు రావడం లేదని లారీల యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాములుగా 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ.14,400లు చెల్లించి రీచ్‌ల వద్దకు వచ్చినప్పుడు లారీల్లోకి ఇసుకను ఎత్తడానికి సపరేట్‌గా రూ. 4వేలు, పట్టాదారుడికి రూ.1,000లు, జేసిబితో ఇసుకను ఎత్తినందుకు రూ.500లు, సీరియల్ నెంబర్ రాసినందుకు రూ.100, కాంటకు రూ.100, వే బిల్లుకు రూ.100ను లారీల యజమానులు చెల్లిస్తున్నారు. వీటితో పాటు అదనంగా ప్రతి లారీలో రెండు నుంచి మూడు బకెట్‌ల ఇసుకను ఒక్కో బకెట్ ఇసుకకు రూ. 2 వేలు మూడు బకెట్‌లను రూ.6 వేలను కచ్చితంగా చెల్లిస్తేనే లారీలను ఆ రీచ్‌ల నుంచి కాంట్రాక్టర్ బయటకు పంపిస్తున్నారు. యితే కాంట్రాక్టర్‌లు, పిఓలు అదనపు బకెట్‌ల పేరుతో తమను వేధిస్తున్నారని దీనివల్ల ఆర్‌టిఓలు, పోలీసులు అధికలోడ్‌తో వెళ్లే తమ లారీలను సీజ్ చేస్తున్నారని లారీల యజమానులు వాపోతున్నారు. దీంతోపాటు ప్రతిరీచ్‌ల వద్ద పనిచేపే పిఓలు ప్రతిరోజులు లక్ష రూపాయల వరకు సంపాదిస్తున్నారని వారి చెప్పింది వినకుంటే స్థానికంగా తమ లారీలను తిరగనివ్వడం లేదని లారీల యజమానులు వాపోతున్నారు. ఇప్పటికే పలు రీచ్‌ల వద్ద ఉన్న పిఓలపై టిజిఎండిసి ఫిర్యాదులు అందుతున్న చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దళారీ వ్యవస్థను అరికట్టాలని కోరతున్నారు.

# ఫీజు బకాయిలు విడుదల చేయాలని

# యాదాద్రి కలెక్టరేట్ ముట్టడి






## వేలాది మంది విద్యార్థులతో దద్దరిల్లిన కలెక్టరేట్

## పోలీసులకు విద్యార్థులకు తోపులాట రణరంగంగా మారిన కలెక్టరేట్

## పల్లగొర్ల మోదీరాందేవ్

భువనగిరి కలెక్టరేట్,రోమింగ్ న్యూస్: లిఎస్.సీ, ఎస్టీ, బీసీ, ఇబిసి మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి ₹7,500 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణన్న పిలుపుమేరకు బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలోయాదాద్రి కలెక్టరేట్ ముట్టడించిన వేలాది మంది విద్యార్థులు రాలిగా వచ్చే తరుణంలో పోలీసులకు విద్యార్థులకు తోపులాటతో కలెక్టరేట్ రణరంగంగా మారింది. ముఖ్య నాయకులతో డిప్యూటీ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7500 కోట్లను వెంటనే విడుదల చేయాలి చదువుకునే ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్షిప్ ఇవ్వాలని కాలేజీ ఫీజులను ప్రభుత్వమే పూర్తిగా భరించాలి. జీవో నెంబర్ 29 ను రద్దు చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 ల ఉద్యోగాలను భర్తీ చేయాలి. స్కైవర్లు ఫ్లైఓవర్లు కట్టడానికి ఎంఎల్‌ఏ ఆఫీసులు కట్టడానికి మంత్రులకు కార్లు కోనడని డబ్బులు ఉంటాయి గాని విద్యార్థులకు స్కాలర్షిప్లు డబ్బులు ఇవ్వడానికి ఉండవా అని సూటిగా ప్రశ్నించారు. మూసి మురికి తీయడానికి ₹ లక్ష50 వేల కోట్లు ఉంటాయి.... భవిష్యత్తు సంపద కలిగినటువంటి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవా?! మిషన్ భగీరథ మిషన్ కాకతీయ... లక్షల కోట్ల బడ్జెట్ పెడతారు... ఎందుకంటే అవిటి మీద కమిషన్లు వస్తాయి... విద్యార్థుల మీద కమిషన్లు రావు... 100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం యువతలకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచింది ఈ ప్రభుత్వం అని చెప్పారు. వైయస్సార్ ముఖ్యమంత్రి హయాం 2008లో ఆర్ కృష్ణన్న అమరణ నిరాహార దీక్ష చేసి పేద విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించే విధంగా రియంబర్స్మెంట్ పెట్టిస్తే ఈ ప్రభుత్వం తుంగలోకి తొక్కింది... వెంటనే 2008 జీవో ప్రకారం ప్రభుత్వమే పూర్తిఫీజులను భరించాలని డిమాండ్ చేశారు. ఇంటర్ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ 1800 నుంచి 15 వేలకు పెంచాలి దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కాలర్షిప్ ఇవ్వాలి హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 1100 నుండి 3,000 కు పెంచాలి, స్కాలర్షిప్ల 5000 నుంచి 20 వేలకు పెంచాలి గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలి అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకుల ఏర్పాటు చేయాలి, కాలేజ్ హాస్టల్స్ జిల్లా కేంద్రాలతోపాటు హైదరాబాద్లో కలిపి మరో 400 హాస్టల్స్ మంజూరు చేయాలి ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయాలి పోటీ పరీక్షల కోసం జిల్లాకు మూడు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి లేని యెడల ప్రభుత్వాన్ని అటుడికించి ధర్నాలు రాస్తారోకోలు బందులు చేసి బస్సులు దానం చేస్తాం అని హెచ్చరించారు ఈ సమావేశంలో వట్టెం మధు ,కరుణాకర్ రెడ్డి, ఎత్తరి చందు, భూక్య బాలాజీ నాయక్,నల్ల గుణవర్ధన్, విజ్ఞాన్, జస్వంత్, ఉపేందర్, మనసా,శంకర్, నవీన్, వాసు, శిరీష, రమాదేవి ఉషాశ్రీ పాల్గొన్నారు,



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం
23 అక్టోబర్
2024





# నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

**హాజరవుతున్న సోనియా, రాహుల్, ఖర్గే... నామినేషన్ కార్యక్రమానికి రేవంత్ రాక**



తిరువనంతపురం,అక్టోబర్ 22 : కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. 23వ తేదీ బుధవారంనాడు ఆమె నామినేషన్ వేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం ఇచ్చాయి. ప్రియాంక నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ హాజరవుతున్నారు. మధ్యాహ్నం 11 గంటలకు కల్పెట్ట న్యూ బస్టాండ్ నుంచి రాహుల్, ప్రియాంక కలిసి రోడ్‌షోలో పాల్గొంటారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం12 గంటలకు ప్రియాంక నామినేషన్ వేస్తారు. ఐదేళ్లుగా పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో ఉంటున్న ప్రియాంకగాంధీ తొలిసారి ఎన్నికల పోటీలోకి దిగుతున్నారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో రెండు చోట్ల గెలిచిన రాహుల్ గాంధీ వయనాడ్ నియోజకవర్గాన్ని వదులుకోవడం అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. గత వారంలో రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీ స్థానాలు, లోక్‌సభ స్థానాలకు ఉపఎన్నికలను ఈసీ ప్రకటించింది. ఆ వెంటనే వయనాడ్ నుంచి ప్రియాంకగాంధీని తమ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. నవంబర్ 13న వయనాడ్ లోక్‌సభకు ఎన్నిక జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి. కాగా, వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి పోటీగా నవ్య హరిదాస్‌ను బీజేపీ పోటీలోకి దింపింది. బీజేపీలో డైనమిక్ నేతగా నవ్య హరిదాస్‌కు పేరుంది. వృత్తిరీత్యా మెకానికల్ ఇంజనీర్ అయిన ఆమె 2007 బీటెక్ పూర్తి చేశారు. కోజికోడ్ కార్పొరేషన్ కౌన్సిలర్‌గా, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా నవ్యహరిదాస్ సేవలందించారు.ఇదిలావుంటే మంగళవారం ఢిల్లీలోని తన నివాసం నుంచి రాహుల్ సోదరిత ప్రియాంకతో కలసి వాయనాడ్ కు బయలుదేరారు. బుధవారం వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంకాగాంధీ వాద్రా నామినేషన్ వేయనున్నారు. ఈ నేపథ్యంలో సోదరితో కలిసి రాహుల్‌గాంధీ వాయనాడ్‌కు బయలుదేరారు. రాత్రికి అక్కడే బస చేసి రేపు నామినేషన్ దాఖలు చేయనున్నారు. తాను రాజీనామా చేసినా తాను ఇక్కడి ప్రజలకు దూరం కాబోనని, ఇక్కడి నుంచి తన సోదరిని బరిలో దించుతామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల కాంగ్రెస్ హైకమాండ్ ప్రియాంకాగాంధీని వాయనాడ్ లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించింది. ఇదిలావుంటే ప్రియాంక నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ సిఎం రేవంత రెడ్డి మంగళవారం సాయంత్రం కేరళకు బయలుదేరారు. బుధవారం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. తిరిగి ఆయన బుధవారం హైదరాబాద్ చేరుకుంటారు.

# విద్యుత్ ఛార్జీల పెంపును తిరస్కరించండి

**ఈఆర్‌సికి కెటిఆర్ బృందం వినతి**



హైదరాబాద్, అక్టోబర్ 22 : విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు అనుమతి ఇవ్వాలంటూ విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు దాఖలు చేసిన ప్రతిపాదనలను తిరస్కరించాలని భారాస డిమాండ్ చేసింది. సోమవారం రాష్ట్ర జెన్‌కో బహుళ వార్షిక టారిఫ్ ప్రతిపాదనలపై తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్‌సీ) హైదరాబాద్‌లోని కార్యాలయంలో బహిరంగ విచారణ నిర్వహించింది. దీనికి పలు వర్గాల వారు హాజరై అభ్యంతరాలు, సూచనలు ఇచ్చారు. విచారణ ముగిసిన తరవాత మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, భారాస ఎమ్మెల్యేలు, ఇతర నేతలతో కలిసి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండలి కార్యాలయానికి వచ్చి ఈఆర్‌సీ ఛైర్మన్ శ్రీరంగారావుకు వినతిపత్రం అందజేశారు. అనేక వర్గాలకు ఉచిత విద్యుత్ అందిస్తామంటూ చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలపై రూ.18,500 కోట్ల మేర వివిధ పేర్లతో ఛార్జీల భారాన్ని మోపేందుకు సిద్ధమైందని కేటీఆర్ ఆరోపించారు. ఈఆర్‌సీకి విద్యుత్ సంస్థలు సమర్పించిన 9 ప్రతిపాదనలను పక్కన పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇళ్లకు వినియోగించే కరెంటు నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్‌కు స్థిరఛార్జీని రూ.10 నుంచి రూ.50కి పెంచాలని డిస్కంలు కోరాయన్నారు. దీంతోపాటు పరిశ్రమల కరెంటు ఛార్జీలను ఒకే కేటగిరీ కిందకు తేవాలంటూ చేసిన ప్రతిపాదనలు ఏమాత్రం ఆమోదయోగ్యం కావని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని, ఇప్పటికే ప్రభుత్వ అసంబద్ధ విధానాలతో పారిశ్రామిక ప్రగతి మందగించి అనేక రంగాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని పేర్కొన్నారు. 2022-23 సంవత్సరానికి ఖర్చులు బాగా పెరిగాయని ట్రూఅప్ పేరుతో రూ.830 కోట్ల అదనపు వసూలు కోసం జెన్‌కో ఇచ్చిన ప్రతిపాదనలను ఎలా అనుమతిస్తారని ఈఆర్‌సీని విద్యుత్ రంగ నిపుణులు వేణుగోపాల రావు, తెలంగాణ పరిశ్రమల ప్రతినిధులు ప్రశ్నించారు. 2024-29 కాలానికి జెన్‌కో ప్రతిపాదించిన 'బహుళ వార్షిక టారిఫ్' ప్రతిపాదనలు కూడా ఎక్కువగా ఉన్నాయని పలువురు తెలిపారు. డిస్కంల ప్రతిపాదనలపై ఈ నెల 23న హైదరాబాద్‌లో, 24న నిజామాబాద్‌లో ఈఆర్‌సీ విచారణ జరపనుంది.

## తొమ్మదో అంతస్తు నుంచి దూకి టెకీ ఆత్మహత్య

హైదరాబాద్, అక్టోబర్ 22 : రామంతపూర్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగిని ఆత్మహత్య కలకలం రేపుతోంది. రామంతపూర్ లోని సీఎస్ టెక్నాలజీ లో కస్టమర్ రిలేషన్స్ ఎగ్జిక్యూటివ్ గా విధులు నిర్వహిస్తున్న పిన్నపాటి హరిత (24) తొమ్మిదవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. తుకారం గేట్ నార్త్ లాలాగూడ, సికింద్రాబాద్ కు చెందిన పినపాటి రమేష్ (64) కు ఇద్దరు కూతుళ్లు. ఇటీవలే పెద్ద కూతురు పెళ్లి అయింది. చిన్న కూతురు హరిత క్లైంట్ సర్వీస్ సొల్యూషన్స్ లో కస్టమర్ రిలేషన్స్ ఎగ్జిక్యూటివ్ గా విధులు నిర్వర్తిస్తుంది. అక్టోబర్ 21న యధావిధిగా సాయంత్రం ఐదు గంటలకి డ్యూటీకి వెళ్లి అక్టోబర్ 22 న ఉదయం నాలుగు గంటలకు రావాల్సి ఉండగా రాలేదు.. రాత్రి 2 గంటలకు హరిత టీం లీడర్ నుంచి తండ్రి రమేష్ కి కాల్ చేసి ఈ విషయం చెప్పారు. ఆర్థిక ఇబ్బందులే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆత్మహత్యలు చేసుకోకండి: నేరెళ్ల శారద

హైదరాబాద్,అక్టోబర్ 22 : విద్యార్థులు ఎవరు ఆత్మహత్య చేసుకోవద్దని.. కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులు పెడితే నేరుగా తనకు కాల్ చెయ్యండని తెలంగాణ మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరేళ్ల శారద విద్యార్థులకు సూచించారు. హైదరాబాద్ బాచుపల్లిలోని నారాయణ కాలేజీలో ఇటీవల ఇంటర్ విద్యార్థిని అనూష ఆత్మహత్యకు పాల్పడటంతో మంగళవారం ఆమె కాలేజీకి వెళ్లారు. అనూష మృతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా.. విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై ఆందోళన వ్యక్తం చేసిననేరేళ్ల శారద.. నారాయణ జూనియర్ కళాశాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థిని అనూష ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు. అనూష మృతి నేపథ్యంలో బాచుపల్లి నారాయణ జూనియర్ కళాశాల స్టాఫ్ మొత్తాన్ని మార్చాలని ఆమె ఆదేశించారు. తాను మీడియాతో మాట్లాడుతుండగా వీడియో రికార్డు చేసిన కళాశాల సిబ్బందిపై నేరేళ్ల శారద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సీయోల్‌లో కొనసాగుతున్న మంత్రుల పర్యటన

**హన్‌నది పునరుజ్జీవ ప్రాజెక్టు సందర్శన**



హైదరాబాద్,అక్టోబర్22 : సియోల్: దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో తెలంగాణ మంత్రుల పర్యటన కొనసాగుతోంది. దక్షిణ కొరియాలోని ముఖ్యమైన హన్ నది పునరుజ్జీవన ప్రాజెక్టును మంత్రులు, అధికారుల బృందం పరిశీలించింది. సియోల్ నగరంలో నీటి సరఫరా, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థకు ఈ నది కీలకంగా మారింది. కాలుష్యానికి గురైన హన్ నదిని శుభ్రపరిచి దక్షిణ కొరియా ప్రభుత్వం పునరుద్ధరించింది. మొత్తం 494 కి.మీ. విస్తీర్ణంలో ఉన్న ఈ నది.. సియోల్ నగరంలో 40 కి.మీ. మేర ప్రవహిస్తోంది. ప్రక్షాళన తర్వాత శుభ్రంగా మారి, ఇప్పుడు సియోల్ నగరానికి ఒక ముఖ్యమైన పర్యాటక ప్రదేశం, జలవనరుగా మారింది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పురపాలకశాఖ, జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు ఈ నదిని పరిశీలించారు.

# రోల్స్ రాయల్ రిజిస్ట్రేషన్ చేసిన రామ్‌చరణ్

**స్వయంగా ఆర్టీఏ కార్యాలయానికి చెర్రీ**

**చెర్రీతో ఫోటోలు దిగిన స్టాఫ్, ప్రజలు**



హైదరాబాద్,అక్టోబర్ 22 : ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసులో హీరో రామ్‌చరణ్ సందడి చేశారు. తాను ఇటీవల కొనుగోలు చేసిన రోల్స్ రాయ్స్ కారు రిజిస్ట్రేషన్ కోసం ఆర్టీఏ ఆఫీస్‌కు రామ్‌చరణ్ వచ్చారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసు స్టాఫ్, అక్కడికి వచ్చిన వారు ఆయనతో సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు పోటీ పడ్డారు. రోల్స్ రాయిస్ కంపెనీకి చెందిన ఈ కారు ధర ఏకంగా ఏడున్నర కోట్లు. ఇక ఆన్ రోడ్ ధర ఇంకా ఎక్కువ. రోల్స్ రాయిస్ స్పెక్టాగ్రా పిలువబడే ఈ కారు ఇండియాలో రెండవ కారు అని తెలుస్తోంది. రామ్ చరణ్ కారుకు ఆయన కోరుకున్న విధంగా టీజీ 09 సీ 2727 అనే నెంబర్‌ను అధికారులు కేటాయించారు. ఆ మధ్య చరణ్, ఉపాసన ముంబైలో జరుగుతున్న అనంత్ అంబానీ పెళ్లి వేడుకలకు వెళ్ళడానికి ఎయిర్ పోర్ట్ లో ఈ రోల్స్ రాయిస్ కారులో వెళ్లగా అక్కడ వీడియోలు వైరల్ గా మారాయి. రోల్స్ రాయిస్ కారు చరణ్ స్వయంగా డ్రైవ్ చేసుకుంటూ రాగా ఉపాసన కూడా ఈ కారులో కూతురు క్లీంకారాతో కలిసి వచ్చింది. నిజానికి రోల్స్ రాయిస్ కంపెనీ ఈ కారుని జనవరిలో రిలీజ్ చేయగా అప్పుడే చరణ్ బుక్ చేయించగా అది జూలై నెలలో మధ్యనే డెలివరీ అయింది. ఇది దేశంలో రెండవ కారు కాగా హైదరాబాద్ లో ఈ కార్ ఫస్ట్ కస్టమర్ రామ్ చరణ్ కావడం గమనార్హం.

# బుల్‌డోజర్లుకు అడ్డంగా నిలబడతా

**బిఆర్ఎస్ నేతలవి తప్పుడు ఆరోపణలు**

**అంబర్‌పేటలో పర్యటించిన ఎంపి రఘునందన్**





హైదరాబాద్, అక్టోబర్ 22 : ప్రజలను తప్పుదోవ పట్టించి ఇబ్బందులకు గురి చేయడమే బీఆర్ఎస్ పార్టీ నాయకుల పని అని బిజెపి నేత, మెదక్ ఎంపి రఘునందన్ రావు ఆరోపించారు. అంబర్‌పేట మూసీ పరివాహక ప్రాంతంలో బీజేపీ నేతలతో కలిసి ఎంపీ రఘునందన్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను హైడ్రాకు మద్దతు చేశానని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. హైడ్రా మూసీ పరివాహక ప్రాంతం ఒకటేనా అనే విషయాన్ని ముందుగా బీఆర్ఎస్ నేతలు చెప్పాలని కోరారు. మూసీ పరివాహక ప్రాంత బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది.. బుల్‌డోజర్‌కు తాము అడ్డంగా నిలబడతామని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో మూడు గంటలు కాదు ఆరు గంటలు ఉంటామని రఘునందన్ రావు తెలిపారు. గోల్నాక డివిజన్లోని మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు విశ్వాసం కల్పిస్తున్నాం.. ఎన్ని విభాగాల అధికారులు వచ్చి మార్కులు వేసిన మీకు అండగా నిలుస్తాం.. చివరి శ్వాస వరకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు పేద ప్రజలకు అండగా ఉంటారని రఘునందన్ పేర్కొన్నారు. రెండు రోజులపాటు మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను కలుస్తాం.. చివరి శ్వాస వరకు మీకు మేము అండగా ఉంటామని ఎంపీ రఘునందన్ చెప్పారు. రాజకీయాలపై మాట్లాడి బురదలు చల్లుకోవడం కాకుండా.. చాతనైతే పేద ప్రజలకు అండగా ఉందాం అని అన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం 23
అక్టోబర్ 2024





# ప్రజావాణికి మొత్తం 518 దరఖాస్తులు

హైదరాబాద్,అక్టోబర్22 : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 518 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 130, విద్యుత్ శాఖ కు సంబంధించి 82, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 72, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సంబంధించి 55, సాంఘిక సంక్షేమం శాఖకు సంబంధించి 29, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 1, ఇతర శాఖలకు సంబంధించి 150 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



# హింసను ప్రేరేపించేలా సిఎం రేవంత్ మాటలు

## బంజారాహిల్స్ స్టేషన్‌లో ఎర్రోళ్ల ఫిర్యాదు

హైదరాబాద,అక్టోబర్22 : కేటీఆర్, హరీశ్‌రావును బుల్డోజర్లతో తొక్కిస్తానని సీఎం రేవంత్ రెడ్డి బెదిరింపులకు పాల్పడటంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిపై హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రేవంత్ రెడ్డి బెదిరింపులతో తమ నాయకుల భద్రతపై తమకు ఆందోళన కలుగుతున్నదని పేర్కొన్నారు. హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేసి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేసిన అనంతరంఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా కాకుండా ముఠా నాయకుడిగా ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు. పాలన చేతకాక అసహనంతో అశాంతి లేపే కుట్రకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. రేవంత్ వాడుతున్న ఆటవిక భాష శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తోందని అన్నారు. వీపు చింతపండు చేస్తా.. బుల్డోజర్లు ఎక్కించి తొక్కుతా అని మా నేతలు కేటీఆర్, హరీశ్ రావులను ఉద్దేశించి రేవంత్ మాట్లాడుతున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా.. రేవంత్ బండ బూతులు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ పై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న పోస్టు పెడితేనే మా సోషల్ మీడియా కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదుచేస్తున్నారని ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు. తొక్కుతా చంపుతా అంటూ సీఎం స్థాయిలో బజారు భాష మాట్లాడం వల్ల కింది స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలను హింస చేయడానికి ప్రేరేపిస్తున్నారని అన్నారు. సీఎం భాష వల్లే మా నేతలపై దాడులు జరుగుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. ఖమ్మంలో హరీశ్ రావుపై, ముషీరాబాద్ లో కేటీఆర్ పై, కొండాపూర్ లో కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడులు రేవంత్ చేయించిన దాడులే అని తెలిపారు. రేవంత్ తన తీరు మార్చుకోకపోతే జరిగే పరిణామాలకు ఆయనే భాధ్యత వహించాలని హెచ్చరించారు.

# పోలీస్ కుటుంబాల ధర్నా

వరంగల్, అక్టోబర్ 22 : కానిస్టేబుల్స్‌తో వెట్టిచాకిరి చేయిస్తూ కనీసం సెలవులు కూడా ఇవ్వకుండా కుటుంబాలకు దూరం చేస్తున్నారని ఆరోపిస్తూ వరంగల్ జిల్లాలోని నాలుగో బెటాలియన్ వద్ద పోలీస్ కానిస్టేబుల్స్ కుటుంబాలు ధర్నా చేపట్టారు. ఒకే రాష్ట్రం, ఒకే పోలీస్ నినాదంతో రోడ్డుపై బైఠాయించి నిరసనతెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే కానిస్టేబుల్స్‌కు వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా, రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# బంగాళాఖాతంలో వాయుగుండంగా అల్పపీడనం



## తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం

## వంద కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు

## ఉభయ తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

అమరావతి/హైదరాబాద్, అక్టోబర్ 22 : ఈనెల 23,24వ తేదీల్లో ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి బుధవారం నాటికి తుఫాన్‌గా బలపడనుందని వెల్లడించింది. రెండు రోజుల పాటు ఉత్తరకోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. తీరం వైపు వెళ్లే కొద్దీ తుఫాన్ మరింత బలపడనున్నట్లు అధికారులు తెలిపారు. తుఫాను తీరందాటే సమయంలో గంటకు 100-110 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. తూర్పుమధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం అక్టోబరు 24, 25న పూరీ, సాగర్ ద్వీపం మధ్య తీరం దాటే అవకాశం ఉందని ఈ ప్రభావంతో అనకాపల్లి విజయనగరం, మన్యం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అల్లూరి జిల్లాల్లోని కొన్ని చోట్ల భారీ వర్షాలు, మిగిలిన చోట్ల విస్తారంగా తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ కూర్మనాథ్ తెలిపారు. అలాగే తెలంగాణలో రాబోయే రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని పేర్కొంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుందని.. పారాదీప్‌కు 700 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని తెలిపింది. పశ్చిమ వాయువ్య దిశగా కదిలి తూర్పు మధ్య బంగాళాఖాతంలో బుధవారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉందని చెప్పింది. ఆ తర్వాత వాయువ్య దిశగా కదులుతూ 24వ తేదీ వరకు తీవ్ర తుఫానుగా మారుతుందని హెచ్చరించింది. అదే రోజు రాత్రి, 25న ఉదయం ఒత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతమైన పూరీ, సాగర్ ద్వీపం మధ్య తుఫాను తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. తుఫాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వస్తాయని.. గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది. అలాగే, ఉపరితల ద్రోణి వాయుగుండం నుంచి దక్షిణ తమిళనాడు తీరం వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుచరుడి దారుణ హత్య

## హత్యకు నిరసనగా అనుచరులతో కలిసి జీవన్‌రెడ్డి ధర్నా

## హత్యను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

జగిత్యాల, అక్టోబర్ 22 : కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు, మాజీ ఎంపీటీసీ మారు గంగారెడ్డి (58) దారుణహత్యకు గురయ్యారు. జగిత్యాల జిల్లా జాబితాపూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం సంతోష్ అనే వ్యక్తి గంగారెడ్డిని కారుతో ఢీకొట్టాడు. ఆ తర్వాత కత్తితో పొడిచాడు. తీవ్రగాయాలపాలైన గంగారెడ్డిని స్థానికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. ఈ హత్యకు నిరసనగా జగిత్యాల పాతబస్టాండ్ వద్ద తన అనుచరులతో కలిసి జీవన్‌రెడ్డి ధర్నాకు దిగారు. కాంగ్రెస్ నాయకులకు రక్షణ లేనప్పుడు తామెందుకని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. జగిత్యాలలో భారాస ప్రభుత్వమా అని మండిపడ్డారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు మారు గంగారెడ్డి (55) హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. అనుచరుడి హత్యపై జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తన అనుచరుడిని హత్య చేయడం అంటే తనను కూడా హత్య చేసినట్లే అని ఎమ్మెల్సీ అన్నారు. హత్యకు నిరసనగా ఆస్పత్రి వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సంతోషపడాలా.. తన అనుచరులను చంపేస్తున్నారని బాధపడాలో తెలియని పరిస్థితిలో తాను ఉన్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. తన అనుచరుడిని చంపిన నిందితుడు ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున డబ్బులు పంచారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు అడ్డువస్తే భౌతికంగా దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నిందితుడు తన అనుచరుడిని చంపేస్తానని ముందే హెచ్చరించాడని అన్నారు. అంత హెచ్చరించినా పోలీసులు కనీసం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. జరుగుతున్న పరిణామాలను తలుచుకుంటే గుండె తరుక్కుపోతుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా... మారు గంగారెడ్డి హత్యపై ఎమ్మెల్యే సంజయ్ ఆరా తీశారు. జగిత్యాల ఎస్పీకి ఎమ్మెల్యే ఫోన్ చేసి హత్య గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, హత్యలో ప్రమేయం ఉన్న ఏ ఒక్కరినీ వదలొద్దని ఆదేశాలు జారీ చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారి పట్ల కఠినంగా వ్యవహరించండి అంటూ ఎస్పీకి ఎమ్మెల్యే సంజయ్ ఆదేశించారు.

# బుల్‌డోజర్ కూల్చివేతలపై మరోమారు సుప్రీం ఆగ్రహం

## అక్రమ నిర్మాణాలు అయితే అభ్యంతరం లేదని వ్యాఖ్య



న్యూఢిల్లీ,అక్టోబర్ 22 : ఉత్తర్ ప్రదేశ్ బహ్రైచ్ జిల్లాలో ఇటీవల దుర్గా నిమజ్జనం సమయంలో అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లలో 22 ఏళ్ల యువకుడు రామ్ గోపాల్ మిశ్రాను వేరే వర్గం వ్యక్తులు కాల్చి చంపారు. ఈ ఘటనలో పోలీసులు మహ్మద్ ఫహీన్, మహ్మద్ సర్ఫరాజ్, అబ్దుల్ హమీద్, మహ్మద్ తలీమ్ అలియాస్ సబ్లూ మరియు మహ్మద్ అఫ్జల్‌ని అరెస్ట్ చేశారు. నేపాల్ పారిపోతున్న సమయంలో మహ్మద్ తలీమ్, మహ్మద్ సర్ఫరాజ్‌లను పోలీసులు ఎన్‌కౌంటర్ చేసి పట్టుకున్నారు. అయితే, ఈ కేసు తర్వాత ఉత్తర్ ప్రదేశ్ సర్కార్ నిందితుల ఇళ్లపై బుల్డోజర్ యాక్షన్‌కి దిగింది. నిందితుల కుటుంబా లకు ప్రభుత్వం ఇళ్లను కూల్చివేస్తున్నట్లుగా నోటీసులు ఇచ్చింది. అయితే, తాజాగా సుప్రీంకోర్టు కూల్చివేత నోటీసులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారించింది. ప్రభుత్వానికి పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసింది. వారు మా ఆర్డర్‌ను ఉల్లంఘించే రిస్క్ తీసుకోవాలనుకుంటే, అది వారి ఇష్టం' అని జస్టిస్ గవాయ్ అన్నారు. అయితే, నిర్మాణాలు చట్టవిరుద్ధమైతే తాము జోక్యం చేసుకోబోమని 'బుల్డోజర్ జస్టిస్'కేసులో తమ ఉత్తర్వులు పేర్కొన్నట్లు కోర్టు తెలిపింది. బుధవారం జరిగే తదుపరి విచారణకు ముందు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఉత్తర్ ప్రదేశ్ సర్కార్‌ని కోరింది. పిటిషనర్ల తరుపున సీనియర్ న్యాయవాది సియు సింగ్ వాదించారు. అక్టోబర్ 13న హింసాకాండ జరిగిన తర్వాత స్థానిక అధికారులు కూల్చివేత నోటీసులు ఇచ్చి మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని కోరారు. అంతకుముందు, అలహాబాద్ హైకోర్టు కూల్చివేత నోటీసులకు రిప్లై దాఖలు చేయడానికి గడువును 15 రోజులకు పొడిగించింది, ప్రతిస్పందనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర అధికారులను ఆదేశించింది. రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోబోమని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ కోర్టుకు హామీ ఇచ్చారు.

# డిజిటల్ క్రాప్ సర్వేపేరుతో ఏఈఓలకు వేధింపులు

## సర్వేకు ఒప్పుకోలేదని 150 మంది సస్పెన్షన్

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్



హైదరాబాద్,అక్టోబర్ 22 : డిజిటల్ క్రాప్ సర్వేపేరుతో ఏఈఓలను వేధించడం తగదని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సర్వేకు ఒప్పుకోలేదని 150 మంది ఏఈఓలను సస్పెండ్ చేయడం దారుణమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ ఒక ప్రకటనలో ఖండించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో పక్క రాష్ట్రాల్లో ఏజెన్సీలు, ఇతర శాఖల సహాయంతో కేంద్ర ఇచ్చే నిధుల ద్వారా సర్వే జరుగుతుంటే ఇక్కడ ఎందుకు ఏఈఓల నెత్తిన రుద్దుతున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు మేలు చేసేందుకు ఐదు వేల ఎకరాలకు ఒక ఏఈఓను నియమించాం. 1500 కొత్త ఏఈఓల పోస్టులను సృష్టించి 2,601 రైతు వేదికలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. తెలంగాణ లో వ్యవసాయ విస్తరణ, సాగు పెంపు, అధిక దిగుబడి సాధించి దేశానికి అన్నపూర్ణగా తీర్చిదిద్దడంలో ఏఈఓల పాత్ర ఎనలేనిదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కొత్త వారిని నియమించి సర్వే చేపట్టాలన్నారు. ఈఓల విజ్ఞప్తి మేరకు డిజిటల్ క్రాప్ సర్వేకు అవసరమైన సహాయకులను నియమించడం, ఏజెన్సీలకు పనిని అప్పగించాలని డిమాండ్ చేశారు. ఏఈఓలలో అత్యధికులు మహిళలు ఉన్నారు. క్రాప్ సర్వే పేరుతో వారిని నిర్మానుష్య వ్యవసాయ కమతాలకు ఎలాంటి రక్షణ లేకుండా ఎలా పంపిస్తారని? వారి భద్రతకు బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. వారు ఇప్పటికే 49 రకాల విధులు నిర్వహిస్తున్నారు. కొత్తగా వారి మీద బరువు ఎందుకు పెడుతున్నారు. ఔట్ సోర్సింగ్ మీద పనిచేస్తున్న వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరించడం ఎంత వరకు సమంజసం.. ప్రజా పాలన అంటే బెదిరింపులేనా అని మండిపడ్డారు. రాష్ట్రంలో నిర్భంద పాలన కొనసాగుతుందని మండిపడ్డారు.

# కేటీఆర్‌కు రాజకీయ పరిజ్ఞానం ఉందా

## కేటీఆర్, హరీష్ రావు వక్రీకరిస్తున్నారు

## మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి



హైదరాబాద్,అక్టోబర్ 22 : మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి కేటీఆర్ చిన్న పిల్లల్లా మాట్లాడుతున్నారని... కేటీఆర్‌కు రాజకీయ పరిజ్ఞానం ఉందా అని ప్రశ్నించారు. సీఎం ఏం చేసినా దాన్ని చెడుగా కేటీఆర్, హరీష్ రావు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా కన్ఫ్యూజ్ క్రియేట్ చేస్తోందన్నారు. కేటీఆర్ బాయిలర్ కోడి. మేము నాటు కోడి. కేటీఆర్‌ను కేసీఆర్ నాజూగ్గా పెంచారు. అయ్య పేరుతో రేవంత్ రెడ్డి సీఎం కాలేదు. ధక్కాముక్కీలు తిని రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. కేటీఆర్ రాజకీయం నేర్చుకోవాలంటే రేవంత్ రెడ్డి దగ్గరకి పోయి క్లాస్‌లు తీసుకోవాలని అంటూ హితవుపలికారు. దామగుండం 360 మీటర్ల ఎత్తు ఉండి.. అక్కడ నుంచి సిగ్నల్స్ పంపడానికి ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో పాటు అనేక సానుకూలతలు ఉండటంతో అక్కడ రాడార్ ఏర్పాటు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఎత్తు ఉంది కాబట్టి మనం సేఫ్ అన్నారు. బీఆర్ఎస్ దండుపాళ్యం గ్యాంగ్‌లా తయారయ్యిందని విరుచుకుపడ్డారు. కేటీఆర్ నంబర్ వన్ బేవకూఫ్ అంటూ విమర్శించారు. ఈ దేశంలో రాష్ట్రపతి ఢిల్లీ తరువాత వచ్చి నివసించేది హైదరాబాద్ అన్నారు. దేశ రక్షణ కోసం కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సీఎం ఇంప్లిమెంట్ చేశారన్నారు. దామగుండంలో రాడార్‌కు జీవో ఇచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వం అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఒక్క సీటు రాకున్నా.. అసెంబ్లీలో ఓడించినా బుద్ధి రాలేదంటూ మండిపడ్డారు. కేంద్ర మంత్రులు సంజయ్, కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి ఎంత నిధులు తెచ్చారని ప్రశ్నించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం
23 అక్టోబర్
2024




## కాళేశ్వరంపై నేటినుంచి క్రాస్ ఎగ్జామినేషన్



హైదరాబాద్,అక్టోబర్22 : కాళేశ్వరం వ్యవహారంలో బుధవారం నుంచి మళ్లీ క్రాస్ ఎగ్జామినేషన్ జరగనుంది. ఇంజినీర్లు, విశ్రాంత ఇంజినీర్లు, ఉన్నతాధికారులను న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. గతంలో విచారణ చేసిన వారిని కూడా మళ్లీ పిలవనున్నారు. ఈనెల 29 వరకు క్రాస్ ఎగ్జామినేషన్ కొనసా గనుంది. మంగళవారం నీటిపారుదలశాఖ అధికారులతో ఆయన సమావేశ మయ్యారు. వీలైనంత త్వరగా తుది నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ డీజీని జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు. ఆనకట్టలు నిర్మించిన సంస్థల ప్రతినిధులనూ జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. నిర్మాణానికి సంబంధించిన అన్ని రికార్డులు, సంస్థల లావాదేవీల వివరాలను కమిషన్ పరిశీలించనుంది. అఫిడవిట్ దాఖలు చేసిన వి. ప్రకాశ్‌ను కూడా విచారించనుంది. ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికల ఆధారంగా విచారణ జరగనుంది.

# మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాల్‌కు నోటీసులు

### రూ.45.46 కోట్ల బకాయిలు చెల్లించాలని ఆదేశం

నిజామాబాద్,అక్టోబర్22 : బీఆర్ఎస్‌కు చెందిన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిమాల్‌కి ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులు మంగళవారం షాక్ ఇచ్చారు. జీవన్‌రెడ్డి మాల్‌కు మరోసారి కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. ఆర్మూర్ ఆర్టీసీ డిపో స్థలంలో నిర్మించిన వ్యాపార సముదాయం.. బకాయిలు చెల్లించకపోవ డంతో ఫైనాన్స్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. రూ.45.46 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలంటూ నోటీసులో పేర్కొంది. కాగా గతంలో జీవన్‌రెడ్డికి ఆర్టీసీ, విద్యుత్ అధికారులు షాక్ ఇచ్చారు. ఆర్మూర్‌లోని ఆర్టీసీ స్థలాన్ని అద్దెకు తీసుకుని ఆ స్థలంలో షాపింగ్ మాల్‌ని జీవన్‌రెడ్డి నిర్మించాడు. అయితే షాపింగ్ మాల్ అ÷–దదెని గత కొంత కాలంగా కట్టకుండా ఎగ్గొడుతున్నాడు. సుమారుగా రూ.7.50 కోట్ల అద్దె బకాయిలు చెల్లించకుండా ఆర్టీసీ అధికారులను బెదిరిస్తూ వస్తున్నాడు. అలాగే తన షాపింగ్ మాల్‌కి విద్యుత్ బిల్లులు కూడా చెల్లించడం లేదు. ఇన్నిరోజులుగా అధికార బలంతో జీవన్‌రెడ్డి అ÷–దదె బకాయిలు అడగడానికి వచ్చిన అధికారులపై చెలరేగిపోయాడు. ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, జీవన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఓడిపోవడంతో ఆర్టీసీ , విద్యుత్ అధికారులు రంగంలోకి దిగి జీవన్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి షాపింగ్ మాల్‌కి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. షాపింగ్ మాల్‌కి బకాయి ఉన్న నగదును వెంటనే చెల్లించాలని లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని ఆర్టీసీ, విద్యుత్ అధికారులు హెచ్చరించారు. అద్దె బకాయిలు చెల్లించని నేపథ్యంలో ఆర్మూర్‌లోని జీవన్‌రెడ్డి మాల్‌ను ఆర్టీసీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మాల్‌కు గతంలో అధికారులు నోటీసులు అతికించి.. తాళం వేశారు. ఒప్పందం ప్రకారం విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్ బాధ్యులు అ÷–దదె చెల్లించకపోవడంతో హైకోర్టు ఆదేశాల మేరకు జీవన్‌రెడ్డి మాల్‌ను స్వాధీనం చేసుకుంటున్నట్టు మైక్‌లో ప్రకటించారు. మాల్‌లో ఉన్న షాపుల యజమానులు సహకరించాలని కోరారు. 2013 జూన్1న బీఆర్ఎస్ ప్రభుత్వం.. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ బస్టాండ్ సమీపంలో 7,059 చదరపు గజాల భూమిని విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ కింద 33 ఏళ్లకు లీజుకు ఇచ్చింది. అయితే, 2017లో ఆ స్థలాన్ని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితరెడ్డి టేకోవర్ చేసుకొని జీవన్‌రెడ్డి మాల్, మల్టీప్లెక్స్‌ను నిర్మించారు.

## గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేయండి

### ఎన్‌కౌంటర్ చేస్తే రూ. 1,11,11,111 రివార్డు

### కర్ణిసేన బహిరంగ ప్రకటన.... సోషల్ మీడియాలో వైరల్

న్యూఢిల్లీ,అక్టోబర్ 22 : గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే రూ. 1,11,11,111 రివార్డు ఇస్తామంటూ కర్ణిసేన బహిరంగంగా ప్రకటించింది. క్షత్రియ కర్ణిసేన జాతీయ అధ్యక్షులు రాజ్ షేకావత్ ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం రాజ్ షెకావత్‌కు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లారెన్స్ బిష్ణోయ్‌ని ఎన్‌కౌంటర్ చేసిన పోలీసుకు కోటి 11లక్షల 11వేల 11వందల 11 రూపాయిల రివార్డ్ ఇస్తామని తెలిపారు. కర్ణిసేనకు చెందిన సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి హత్యకు సూత్రధారుడు, పాత్రధారుడు లారెన్స్ బిష్ణోయ్ అంటూ రాజ్ షేకావత్ వీడియోలో పేర్కొన్నారు. అదే సమయంలో దేశ ప్రజలకు భయం లేని భారతదేశం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు భయం లేకుండా జీవించాలంటే లారెన్స్ బిష్ణోయ్ వంటి వ్యక్తులు ఉండకూడదని తెలిపారు. ప్రజలను భయపెట్టే వ్యక్తులతో దేశానికి ఎప్పుడూ ప్రమాదమేనన్నారు. బిష్ణోయ్ గ్యాంగ్ అరాచకాలు వెలుగులోకి రావడంతో ప్రస్తుతం కర్ణిసేన లారెన్స్ బిష్ణోయ్‌ను లక్ష్యంగా చేసుకుంది. ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతు న్నట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో కలకలం రేపుతోంది. కర్ణిసేనకు చెందిన సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి గత ఏడాది డిసెంబర్5న జైపూర్‌లో హత్యకు గురయ్యారు. ఆయన హత్యకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన గోల్డీ బ్రార్ బాధ్యత వహించాడు. ఈమేరకు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. గోగమేడిని రెండు మూడు సార్లు హెచ్చరించినా వినలేదని.. దీంతో కాల్చి చంపినట్లు గోల్డీ బ్రార్ సోషల్ మీడియాలో వెల్లడించాడు. ఈ నేపథ్యంలో లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే పోలీసులకు కోటి రూపాయిల రివార్డు అందిస్తామంటూ కర్ణి సేనకు చెందిన రాజ్ షెకావత్ మాట్లాడారు. పలు కేసుల్లో దోషిగా ఉన్న లారెన్స్ బిష్ణోయ్ ప్రస్తుతం గుజరాత్‌లోని సబర్మతి జైలులో ఉన్నాడు. జైలు నుంచి పలు హత్యలకు బిష్ణోయ్ ఎ÷–లాన్ చేసినట్లు తెలుస్తోంది. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఈ ఏడాది అక్టోబర్ 12న ఎన్సీపీ నాయకుడు బాబా సిద్ధిఖీని హత్య చేశారు. హీరో సల్మాన్ ఖాన్‌ను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ చాలాసార్లు బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. ఎన్నో హత్యలకు కారకుడైన లారెన్స్ బిష్ణోయ్ ఎన్‌కౌంటర్ విషయాన్ని కర్ణిసేన తెరపైకి తీసుకువచ్చింది.లారెన్స్ బిష్ణోయ్ 1993లో పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లా ధత్తరన్‌వాలిలో పుట్టాడు. ఇతడి తండ్రి హరియాణా పోలీస్ కానిస్టేబుల్. కృష్ణ జింకలను అమితంగా ఆరాధించే బిష్ణోయ్ వర్గానికి చెందిన లారెన్స్ చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో చదివే సమయంలో విద్యార్థి నాయకుడు. ఇదే క్రమంలో గోల్డీ బ్రార్ పరిచయమై నేర సామ్రాజ్యంలోకి అడుగుపెట్టాడు. కాలేజీ గ్యాంగ్ వార్‌లో తన స్నేహితురాలిని సజీవ దహనం చేయడం.. లారెన్స్‌లో తీవ్ర కసిని పెంచింది. రాజస్థాన్‌లో కృష్ణ జింకలను చంపిన కేసులో నిందితుడైన సల్మాన్‌ఖాన్‌ను హత్య చేసేందుకు ప్రణాళిక వేయడం ద్వారా లారెన్స్ వార్తల్లోకెక్కాడు. ఇతడి గ్యాంగ్ కార్యకలాపాలు పంజాబ్, ఢిల్లీ, హరియాణా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లకు విస్తరించాయి.

# పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

### కెటిఆర్ ఈఆర్సీ వద్దకు వెళ్లడం జోక్

### ఫోన్ ట్యాపింగ్‌లో బండారం బయటకపడక తప్పదు

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,అక్టోబర్ 22 : పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీని అఘాఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వాహనంలో సీఎం, మంత్రులు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్ ..... ఆయన ఓ జోకర్ అని విమర్శించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటు పేదవారికి తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. భాధ్యత గల ప్రతిపక్షంగా మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ సహకరించాలని మంత్రి కోరారు. హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. నిర్వాసితుల కష్టాలు తమకు తెలుసునని అన్నారు.. నిర్వాసితులకు ఏ కష్టం రానివ్వమని చెప్పారు. పునరావాసం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. కేటీఆర్ గతంలో విదేశీ పర్యటనలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో త్వరలోనే వారి బండారం బయటపడుతుందని అన్నారు. అప్పుడు వారి రాజకీయ జీవితం క్లోజ్ అనినారు.

## డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్

### నాటు ఐటి..నేడు డ్రోన్‌తో భవిష్యత్ కార్యక్రమాలు

### అభివృద్ధిలో దీని పాత్ర అత్యంత ప్రాధాన్యం

### డ్రోన్లతో శాంతిభద్రతలను కూడా కాపాడవచ్చు

### డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా

### అమరావతి డ్రోన్ సమ్మిట్'లో సీఎం చంద్రబాబు



అమరావతి,అక్టోబర్ 22 : డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్ కానుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు నిజమైన సంపద డేటా. భవిష్యత్తులో దేశానికైనా, కంపెనీకైనా అదే కీలకం. డేటాకు ఏఐను అనుసంధానిస్తే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. ఇటీవల విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి ఆహారం, తాగునీరు అందించామని చెప్పారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన 'అమరావతి డ్రోన్ సమ్మిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానమిలో భారతీయులు చాలా సమర్థులని సీఎం కొనియాడారు. కొన్ని దేశాలు యుద్ధాల్లో డ్రోన్లు వాడుతున్నాయి. మేం మాత్రం అభివృద్ధికి ఉపయోగిస్తాం. శాంతిభద్రతల పరిరక్షణకు వినియోగిస్తాం. పోలీసుశాఖలో విస్తృతంగా ఉపయోగించేందుకు కృషి చేస్తాం. డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచి వారికి చెక్ పెడతాంఅని చంద్రబాబు తెలిపారు. 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేశానని.. ఆరోజుల్లోనే పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించామన్నారు. అమెరికా వెళ్లి 15 రోజులపాటు అనేక సంస్థల ప్రతినిధులను కలిసినట్లు గుర్తు చేసుకున్నారు. నివాస అనుకూల నగరాల్లో దేశంలోనే బెస్ట్ సిటీ హైదరాబాద్ అని చెప్పారు. విదేశాల్లో ఉన్న మనదేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారే ఉన్నారని చెప్పారు. వ్యవసాయం, మౌలిక వసతుల రంగంలో వాటిది కీలకపాత్ర. నగరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు వాడొచ్చు. భవిష్యత్తులో వైద్యరంగంలో పెనుమార్పులు రానున్నాయి. రోగులు ఇంటివద్దే ఉండి చికిత్స తీసుకోవచ్చని అన్నారు. ఎవ్వరయినా ఏపీకి రావాలంటే సరైన సదుపాయాలు లేవన్నారని, దాంతో తాము ఓపెన్ స్కై పాలీసీ తీసుకువచ్చామన్నారు. 5వేల ఎకరాల భూమిని అక్వైర్ చేసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు నిర్మించామన్నారు. ఆ తరువాత ఒకదాని తరువాత మరోటి ముందుకు తీసుకువెళ్లామని, శంషాబాద్ ఎయిర్ పోర్టు కోసం సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీతో 32 సార్లు సమావేశం అయ్యామన్నారు. ఇప్పడు చెపుతన్నా.. హైదారాబాద్ ఇండియాలో చాలా బెస్ట్ సీటీ అని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఇండియా బ్రాండ్ ను ప్రమోట్ చేశారని, డిజిటల్ కరెన్సి విషయంలో రిపోర్టు ఇవ్వాలని ప్రధాని అడిగితే ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు అత్యధికంగా డిజిటల్ కరెన్సి వాడుతున్న దేశం ఇండియా అని తెలిపారు. భవిష్యత్తులో డేటా ఆస్తిగా మారుతుందని, మీ దగ్గర డేటా ఉంటే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వాడి అద్భుతాలు చెయ్యొచ్చునని సీఎం చంద్రబాబు అన్నారు. డ్రోన్ లకు ప్రోగ్రాం ఇచ్చి ఇన్ఫర్మేషన్ తెప్పించుకోవచ్చునని, వరదల సమమంలో ఆహారాన్ని ఫుడ్ సప్లైకి వాడామని చెప్పారు. లక్షా 50 వేల మందికి డ్రోన్ ద్వారా ఆహారం అందించామన్నారు. సిటీలో ఎంత చెత్త పేరుకుపోయిందో డ్రోన్ లు పంపి తెలుసకున్నామన్నారు. దీంతో ఆ చెత్తను వెంటనే ఎత్తేశామని, రేపు ఇదే డ్రోన్ ఓ గేమ్ చేంజర్ అవుతందని ఆయన పేర్కొన్నారు. దీన్ని వ్యావసాయం, మూళిక సధుపాయాలు విషయంలో వాడడం ద్వారా అద్భుతాలు సాధించొచ్చునని అన్నారు. వాటిని ట్రాఫిక్ వైలేషన్, డ్రంకన్ వైలేషన్‌లు జరగకుండా చూస్తున్నామని, భవిష్యత్తులో తప్పుచేసి వారిని పట్టుకోవడానికి డ్రోన్‌లు వాడుతామని చెప్పారు. భవిష్యత్తు ఎలా ఉండబోతోందో మీకు చెప్పదల్చుకున్నానని.. డ్రోన్ తయారీ దారులకు ఈ సదస్సు ద్వారా ఓ అవకాశం వస్తుందన్నారు. ఇప్పుడు కొన్ని దేశాలు డ్రోన్ లను యుద్దాలకోసం వాడుతున్నారని.. తాను మాత్రం డ్రోన్ ద్వారా డెవలెప్‌మెంట్ చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. డ్రోన్ సాంకేతికత, పరిశోధన, ఉత్పత్తి, శిక్షణ రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం రెండురోజుల పాటు డ్రోన్ సమ్మిట్ నిర్వహించ నుంది. సమ్మిట్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా 5,500 డ్రోన్లతో ప్రత్యేక షో నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. సదస్సులో ప్రభుత్వం ముసాయిదా డ్రోన్ పాలసీని వెల్లడించటంతో పాటు అవగాహనా ఒప్పందాలు చేసుకోనుంది.ఈ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. నిర్వాహకులు సీఎంకు డ్రోన్లతో స్వాగతం పలికారు. డ్రోన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబుతోపాటు పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, పలువురు రాష్ట్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు విజయవాడ కృష్ణానది ఒడ్డున బెర్మ్ పార్కు వద్ద సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, 5 వేల డ్రోన్లతో దేశంలోనే అతిపెద్ద డ్రోన్ షోతో పాటు లేజర్ షో తదితర కార్యక్రమాలు ఉంటాయి. ఈ సదస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 400 మంది వక్తలు, ప్రతినిధులు పాల్గొంటారు. వెయ్యి మంది వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, నిపుణులు వస్తారు. డ్రోన్ల తయారీ, వ్యవసాయ లాజిస్టిక్స్, పర్యావరణ పర్యవేక్షణ, విపత్తుల నిర్వహణ, ఆరోగ్యం తదితర రంగాల్లో డ్రోన్ల వినియోగంపై 9 చర్చా సెషన్లు ఉంటాయి. డ్రోన్ల సాంకేతికత వినియోగంపై కీలకమైన నాలుగు ప్రజెంటేషన్లు, ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ ఉంటాయి. వేదిక వద్ద దేశవ్యాప్తంగా డ్రోన్ తయారీదారుల ఉత్పత్తులకు సంబంధించిన 40 ప్రదర్శనశాలలు ఏర్పాటు చేశారు. సదస్సులో తొమ్మిది ప్యానల్ డిస్కషన్లు, 50 స్టాళ్లలో డ్రోన్ల ప్రదర్శన, రాష్ట్ర ముసాయిదా డ్రోన్ పాలసీ పత్రం ఆవిష్కరణ తదితర కార్యక్రమాలు ఉంటాయి. డ్రోన్ల రంగంలో రాష్ట్రాల్లో దేశంలోనే మొదటి స్థానానికి చేర్చేందుకు ఈ సదస్సు తొలి అడుగుగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పౌర విమానయాన శాఖ, డీఎఫ్ఐ, సీఐఐ భాగస్వామ్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు.ఈజ్‌ఆఫ్ లివింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ ప్రభుత్వ విధానమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వివరించారు. పెరుగుతున్న డ్రోన్ల వినియోగాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామని.. యువ పారిశ్రామిక వేత్తలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు.

## సీఆర్‌పీఎఫ్ పాఠశాలలకు బాంబు బెదిరింపులు

### భయపెట్టేందుకే కొందరు నకిలీ ఇ-మెయిల్స్

### అప్రమత్తం అయిన పోలీసులు.. దుండగుల కోసం ఆరా

న్యూఢిల్లీ,అక్టోబర్22 : దేశవ్యాప్తంగా ఉన్న సీఆర్‌పీఎఫ్ పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. కేవలం భయపెట్టేందుకే కొందరు నకిలీ ఇ-మెయిల్‌ను పంపి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కొన్ని పాఠశాలల గదుల్లో పేలుడు పదార్థాలు ఉంచామని, ఉదయం 11 గంటల్లోపు అన్ని స్కూళ్లను ఖాళీ చేయాలని దుండగులు అందులో హెచ్చరించారు. ఇదిలా ఉంటే.. ఆదివారం ఉదయం ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో ఉన్న సీఆర్‌పీఎఫ్ పాఠశాల సమీపంలో భారీ పేలుడు సంభవించిన సంగతి తెలిసిందే. పేలుడు తీవ్రతకు ఆ ప్రాంతంలో దట్టమైన పొగ వ్యాపించింది. పాఠశాల గోడ కూలిపోవడంతోపాటు సమీపంలో ఉన్న దుకాణాలు, కార్లు దెబ్బతిన్నాయి. సమీపంలోని మట్టి, అక్కడ గుర్తించిన తెల్లని పౌడర్ నమూనాలనూ ల్యాబ్‌కు పంపించారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్‌జీ) ఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టాయి. ఇక్కడ ఎన్ఎస్‌జీ రోబోలను మోహరించింది. ఇటీవలికాలంలో బాంబు బెదిరింపులు ఓ సమస్యగా మారాయి. గత కొద్దిరోజులుగా విమానయాన సంస్థలకు ఈ బూటకపు సందేశాలు ఎక్కువయ్యాయి. దాంతో విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇటు ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. విమానయాన భద్రతే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. బెదిరింపులకు పాల్పడేవారిని న్గో÷÷–ల జాబితాలో చేర్చేలా చట్టాలను సవరిస్తున్నామని పేర్కొన్నారు. బెదిరింపు కాల్స్, సోషల్ మీడియా పోస్టులకు పాల్పడేవారికి జీవిత ఖైదు విధించేలా చట్టపరమైన మార్పులు తెచ్చేందుకు యత్నిస్తున్నామన్నారు.

## చెన్నమనేని పౌరసత్వంపై ముగిసిన విచారణ

### నేటికి తీర్పు రిజర్వ్ చేసిన ధర్మాసనం

హైదరాబాద్,అక్టోబర్ 22 : భారాస నేత, వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ పౌరసత్వ వివాదంపై తీర్పు బుధవారానికి వాయిదా పడింది. చెన్నమనేని రమేశ్‌కు జర్మనీ పౌరసత్వం ఉన్నప్పటికీ తప్పుడు పత్రాలతో భారత పౌరసత్వం పొందారని కాంగ్రెస్ నేత, వేములవాడ ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గతంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన కేంద్ర ప్రభుత్వం 2017లో రమేశ్ భారత పౌరసత్వాన్ని రద్దు చేసింది. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించగా.. మరోసారి పరిశీలించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు పునఃపరిశీలించిన కేంద్రం.. తమ నిర్ణయం సరైందేనంటూ రమేశ్ పౌరసత్వాన్ని రద్దు చేస్తున్నట్టు పునరుద్ఘాటించింది. దీంతో రమేశ్ మళ్లీ హైకోర్టును ఆశ్రయించగా.. కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. సుదీర్ఘంగా పూర్తిస్థాయి వాదనలు విని తీర్పు రిజర్వు చేసింది. జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం ఇవాళ వెల్లడించాల్సిన తీర్పును రేపటికి వాయిదా వేసింది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం
23 అక్టోబర్
2024



## దూకుడు ఇన్నింగ్స్‌తో అభిషేక్ అదరగొట్టాడు




పురుషుల టీ20 ఎమర్జింగ్ టీమ్ ఆసియా కప్ 2024 రెండో మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో యూఏఈపై విజయం సాధించింది. భారత ఓపెనర్ అభిషేక్ శర్మ తుఫాను బ్యాటింగ్, రసిక్ సలామ్ అద్భుత బౌలింగ్‌తో భారత్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో 107 పరుగులకే ఆలౌటైన యూఏఈ.. అనంతరం లక్ష్య చేధనలో భారత్ 10.5 ఓవర్లలో 108 పరుగుల విజయ లక్ష్యాన్ని చేధించింది. భారత్ బ్యాటింగ్‌లో టీమ్‌ఇండియా ఓపెనర్ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ.. క్రీజులోకి వచ్చిన వెంటనే దూకుడు బ్యాటింగ్ చేశాడు. దీంతో.. అభిషేక్ శర్మ కేవలం 20 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. జట్టు త్వరగా గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అంతేకాకుండా.. జట్టు నెట్ రన్ రేట్ కూడా మెరుగుపడింది. దీంతో.. దూకుడు ఇన్నింగ్స్‌తో అభిషేక్ ఆండ్రీ రస్సెల్, ట్రావిస్ హెడ్ వంటి డేంజరస్ బ్యాటర్లను అధిగమించాడు. ఆండ్రీ రస్సెల్, ట్రావిస్ హెడ్ ఇద్దరూ ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్లు. అయితే అభిషేక్ శర్మ బ్యాటింగ్ చేసే విధానం, వారిద్దరి కంటే ప్రమాదకరంగా కనిపిస్తున్నాడు. యూఏఈపై ఈ ఇన్నింగ్స్ తర్వాత.. అభిషేక్ రస్సెల్, హెడ్ వంటి బ్యాట్స్‌మెన్‌లను అధిగమించాడు. తాజాగా.. అత్యధిక స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా అభిషేక్ నిలిచాడు. ఇప్పటివరకు అభిషేక్ 623 పరుగులు చేశాడు. ఇందులో అతని స్ట్రైక్ రేట్ 197.0 ఉంది. కాగా.. ఇప్పటివరకు 185.6 స్ట్రైక్ రేట్‌తో 1045 పరుగులు చేసిన ఆండ్రీ రస్సెల్ రెండవ స్థానానికి చేరుకున్నాడు. మూడో స్థానంలో ట్రావిస్ హెడ్ ఉన్నాడు. ఈ ఏడాది ఇప్పటి వరకు టీ20ల్లో 182.1 స్ట్రైక్ రేట్‌తో 1442 పరుగులు చేశాడు. ఫిన్ అలెన్ 177.1 స్ట్రైక్ రేట్‌తో 795 పరుగులు చేయగా.. జాక్ ఫ్రేజర్ 173.9 స్ట్రైక్ రేట్‌తో 668 పరుగులు చేశాడు.

## టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో నేను ఆడాల్సింది..

### టీమిండియా వికెట్ కీపర్ సంజూ శాంసన్




టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్‌లో తాను ఆడాల్సిందని, చివరి నిమిషంలో తుది జట్టు నుంచి తనను తప్పించారని టీమిండియా వికెట్ కీపర్ సంజూ శాంసన్ తెలిపాడు. తుది జట్టు నుంచి తప్పించినందుకు కెప్టెన్ రోహిత్ శర్మ తనకు క్షమాపణలు చెప్పాడన్నాడు. తుది జట్టులో లేకపోవడంతో తాను కాస్త నిరాశకు గురయ్యానని, కానీ ఇలాంటి పరిస్థితులు గతంలో ఎన్నో ఎదుర్కొన్నానని సంజూ పేర్కొన్నాడు. టీ20 ప్రపంచకప్‌కు ఎంపికైన సంజూ.. ఒక్క మ్యాచ్‌లో కూడా ఆడలేదు. రిషబ్ పంత్ జట్టులో ఉండడంతో అతడికి చోటు దక్కలేదు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్లో భారత్ గెలిచిన విషయం తెలిసిందే. స్పోర్ట్స్ జర్నలిస్ట్ విమల్ కుమార్ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంజూ శాంసన్ టీ20 ప్రపంచకప్ రోజులను గుర్తుచేసుకున్నాడు. 'టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్‌లో నాకు ఆడే అవకాశం వచ్చింది. ఫైనల్‌కు ముందు రోజు తుది జట్టులో ఉన్నావని, చెప్పి.. మ్యాచ్‌కు సిద్ధం కావాలన్నారు. నేను బాగా ప్రాక్టీస్ చేశా. కానీ టాస్‌కు 10 నిమిషాల ముందు జట్టులో ఏ మార్పులు లేవని చెప్పారు. నేను కాస్త నిరాశకు గురయ్యాను కానీ.. ఇలాంటి పరిస్థితులు గతంలో ఎన్నో ఎదుర్కొన్నా. వార్మప్‌ల సమయంలో రోహిత్ నన్ను పక్కకు తీసుకు వచ్చి తప్పించాడనికి గల కారణాన్ని వివరించే ప్రయత్నం చేశాడు' అని సంజూ తెలిపాడు. 'శాంసన్.. నీకు అర్థమైందా? అని రోహిత్ శర్మ నాతో అన్నాడు. ముందు మ్యాచ్ గెలవడంపై దృష్టి పెడదాం, మనం తర్వాత మాట్లాడుకోవచ్చు అని నేను అన్నాడు. నీ మనసులో నన్ను తిట్టుకుంటున్నావ్ కదా?, నువ్వు సంతోషంగా లేవనే విషయం నాకు అర్థమవుతుందని రోహిత్ నాతో అన్నాడు. "ఓ ప్లేయర్‌గా ప్రపంచకప్ ఫైనల్ ఆడాలని ఎవరికి ఉండదు, ఈ సమయంలో నువ్వు నాకు వివరించడం సంతోషంగా ఉంది. టాస్‌కు 10 నిమిషాల ముందు మ్యాచ్ ఆడని ఓ ఆటగాడితో మాట్లాడుతున్నావ్ అంటే నువ్వో గొప్ప లీడర్. నీలాంటి సారథితో ప్రపంచకప్ ఫైనల్ ఆడే అవకాశం దక్కకపోవడం బాధించే విషయం" అని నేను జవాబిచ్చాను. రోహిత్ స్థానంలో నేను ఉన్నా అలా మాట్లాడుండకపోయేవాడిని. రోహిత్ భాయ్ గొప్ప కెప్టెన్' అని సంజూ శాంసన్ ప్రశంసల వర్షం కురిపించాడు.

# న్యూజిలాండ్ బౌలర్లకి తిప్పలే..

### పంత్, గిల్ ఆడతారు

### రాహుల్‌పై నమ్మకముంది

### అసిస్టెంట్ కోచ్ టెన్‌డష్కాటే



పుణె: న్యూజిలాండ్ చేతిలో తొలి టెస్టు పరాభవం తర్వాత భారత జట్టు తుది కూర్పుపై సర్వత్రా చర్చ జరుగుతోంది. మెడ కండరాలు పట్టేయడంతో శుభ్‌మన్ గిల్ ఆ మ్యాచ్‌కు దూరమైన విషయం తెలిసిందే. అలాగే వికెట్ కీపర్ రిషభ్ పంత్ మోకాలికి బంతి బలంగా తాకడంతో మైదానం వీడాల్సి వచ్చింది. తిరిగి బ్యాటింగ్ చేసినా కీపింగ్‌కు దూరంగా ఉన్నాడు. ఈనేపథ్యంలో గురువారం నుంచి పుణెలో జరిగే రెండో టెస్టులో వీరిద్దరూ ఆడతారా? లేదా? అనే సందేహం వ్యక్తమవుతోంది. అయితే జట్టు అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డష్కాటే ఈ ఊహాగానాలకు తెరదించాడు. కివీసతో రెండో టెస్టులో గిల్, పంత్ ఆడతారని తేల్చాడు. 'పంత్ బాగానే ఉన్నాడు. మోకాలు కదిలించడంలో కాస్త అసౌకర్యానికి గురైనా ప్రస్తుతం కోలుకున్నాడు. రెండో టెస్టు ఆడతాడనే భావిస్తున్నాం. ఇక గిల్ బెంగళూరు నెట్స్‌లో కూడా పాల్గొని బ్యాటింగ్ చేశాడు. కాస్త అసౌకర్యంగా కనిపిస్తున్నా మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగానే ఉన్నాడు' అని టెన్‌డష్కాటే తెలిపాడు.

మరోవైపు పంత్ విషయంలో ఎలాంటి రిస్కూ తీసుకోకూడదన్న భావనలో టీమ్ మేనేజ్‌మెంట్ ఉంది. రెండేళ్ల క్రితం కారు ప్రమాదంలో అతడి మోకాలికి తీవ్ర గాయమైంది. ఇప్పుడు అక్కడే బంతి తాకడంతో ముందు జాగ్రత్తగా విశ్రాంతినిస్తే బావుంటుందన్న ఆలోచనలో ఉన్నారు. ఒకవేళ ఆడించినా బ్యాటింగ్ మాత్రమే చేయించి కీపింగ్ బాధ్యతలు జురెల్‌కు అప్పగించే అవకాశముంది. మంగళవారం నెట్స్‌లో జురెల్ కీపింగ్ ప్రాక్టీస్ చేయడం కనిపించింది. మరోవైపు పంత్ స్పిన్ బౌలింగ్‌లో బ్యాటింగ్ సాధన కొనసాగించాడు.

# 16 మంది ప్లేయర్లతో ఆస్ట్రేలియా పర్యటనకు టీమిండియా

ఆస్ట్రేలియా టూర్‌కు వెళ్లే భారత ఎ జట్టును భారత క్రికెట్ బోర్డు ప్రకటించింది. రుతురాజ్ గైక్వాడ్‌కు కెప్టెన్సీ, అభిమన్యు ఈశ్వరన్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు. వికెట్ కీపర్లుగా ఇషాన్ కిషన్, అభిషేక్ పోరెల్ ఎంపికయ్యారు. ఇషాన్ గత కొన్ని నెలల్లో రెడ్ బాల్ క్రికెట్‌లో మూడు సెంచరీలు సాధించాడు. అతను డిసెంబర్ 2023లో దక్షిణాఫ్రికా పర్యటన నుంచి తిరిగి వచ్చినప్పటి నుంచి బీసీసీఐ అతన్ని కనికరించడం లేదు. ఇప్పుడు దేశవాళీ క్రికెట్ ద్వారా మళ్లీ సీనియర్ జట్టు వైపు అడుగులు
వేశాడు. గత కొంత కాలంగా దేశవాళీ క్రికెట్‌లో అద్భుతాలు సృష్టిస్తున్న ఆటగాళ్లందరికీ భారత్ ఎ జట్టులో చోటు దక్కింది. వీరిలో సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, రికీ భుయ్, బాబా ఇందర్‌జిత్, ముఖేష్ కుమార్, ఖలీల్ అహ్మద్, నవదీప్ సైనీ, యశ్ దయాల్, మానవ్ సుతార్, తనుష్ కొటియన్ పేర్లు ఉన్నాయి. ఇండియా ఎలో ఇద్దరు లెఫ్ట్ ఆర్మ్, టూ ఆర్మ్ పేసర్లు ఎంపికయ్యారు. సుతార్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలర్ కాగా, కోటియన్ ఆఫ్ స్పిన్నర్ ఎంపికయ్యారు. నితీష్ కుమార్ రెడ్డి ఫాస్ట్ ట్రాక్ చేస్తూనే సీమ్ బౌలింగ్ ఆల్ రౌండర్‌గా ఎంపికయ్యాడు. హార్దిక్ పాండ్యా వారసుడిగా ఆయన్ను పరిగణిస్తున్నారు. అయితే ఈ పర్యటనకు శ్రేయాస్ అయ్యర్ ఎంపిక కాలేదు. తాజాగా ముంబై తరపున సెంచరీ సాధించినా, సెలెక్టర్లు పట్టించుకోలేదు.




రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్ (వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, నితీష్ కుమార్ రెడ్డి, దేవదత్ పడిక్కల్, రికీ భుయ్, బాబా ఇందర్‌జీత్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), ముఖేష్ కుమార్, ఖలీల్ అహ్మద్ , యష్ దయాల్, మానవ్ సుతార్, తనుష్ కోటియన్.

**ఇండియా A జట్టు ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్..**

ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ ఎ జట్టు రెండు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మ్యాచ్‌లు వరుసగా అక్టోబర్ 31, నవంబర్ 7 నుంచి మాకే, మెల్‌బోర్న్‌లలో జరుగుతాయి. ఆ తర్వాత, ఇండియా %ూ% ఆటగాళ్లు భారత సీనియర్ జట్టుతో వార్మప్ ఆడతారు. నవంబర్ 22న పెర్త్ టెస్టుకు ముందు ఈ మ్యాచ్ జరగనుంది.

# నిరాశపర్చిన టైటాన్స్

### బెంగళూరు హ్యాట్రిక్ ఓటమి



హైదరాబాద్ : ప్రొ కబడ్డీ తాజా సీజన్‌లో తెలుగు టైటాన్స్ వరుసగా రెండో ఓటమిని చవిచూసింది. మంగళవారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్ 52-22తో టైటాన్స్‌పై ఘన విజయం సాధించింది. జైపూర్ కెప్టెన్ అర్జున్ దేశ్వాల్ 19 రైడ్ పాయిం ట్లతో చెలరేగాడు. టైటాన్స్ జట్టు కెప్టెన్ పవన్ (7 పాయిం ట్లు) మినహా మిగిలిన ప్లేయర్లంతా ఘోరంగా విఫలమ య్యారు. టైటాన్స్ పేలవ డిఫెన్స్ కారణంగా ఈ మ్యాచ్‌లో ఏకంగా నాలుగుసార్లు ఆలౌటైంది. మరో మ్యాచ్‌లో యూపీ యోధాస్ 57-36తో బెంగళూరు బుల్స్‌పై నెగ్గింది. బుల్స్‌కు ఇది హ్యాట్రిక్ పరాజయం.





## మరోసారి హీటెక్కించే అందంతో శ్రేయా పాప

తెలుగు సినిమా రంగంలో తొలి అడుగులు వేసినప్పటికీ, తన అసలు గుర్తింపు బాలీవుడ్‌లోనే తెచ్చుకున్న నటి శ్రేయా ధన్వంతరి. నాగ చైతన్య హీరోగా నటించిన "జోష్" చిత్రంలో చిన్న రోల్‌తో ఎంట్రీ ఇచ్చిన ఆమె, తర్వాత సందీప్ కిషన్ సరసన "స్నేహగీతం" సినిమాలో హీరోయిన్‌గా కనిపించింది. తెలుగు సినిమాల్లో ఎక్కువ అవకాశాలు లేక ముంబైకి వెళ్లి మోడలింగ్ కెరీర్ మొదలుపెట్టింది. అక్కడ బాలీవుడ్ లో "వై చీట్ ఇండియా" చిత్రంతో నటిగా నిలదొక్కుకుని మంచి పేరు తెచ్చుకుంది. తన ప్రతిభతో పాటు గ్లామర్‌కు కూడా ప్రాధాన్యత ఇస్తున్న శ్రేయా, ఇటీవల "ది ఫ్యామిలీ మెన్" వెబ్ సిరీస్‌తో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో పెద్ద హిట్టు కొట్టింది. అలాగే, "గన్స్ అండ్ గులాబ్స్" సిరీస్‌లో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ తరచూ తన ఫాలోవర్లను కొత్తగా ఆకట్టుకుంటున్న శ్రేయా, తన గ్లామరస్ ఫోటోషూట్లతో అభిమానులను మంత్ర ముగ్ధులను చేస్తోంది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటో ఒకటి వైరల్ అవుతోంది. తెల్లటి ట్యాంక్ టాప్‌లో తన అందాన్ని హైలెట్ చేస్తూ, కూల్ లుక్‌లో ఉన్న శ్రేయా ఈ ఫోటో ద్వారా తన టాటూను హైలైట్ చేసింది. ఫోటోకు "వైట్ లైస్" అంటూ క్యాప్షన్ పెట్టి, ఫోటోషూట్ బృందాన్ని కూడా ట్యాగ్ చేసింది. ఈ ఫోటో చూసిన నెటిజన్లు, శ్రేయా అందచందాలపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇంతకుముందు కూడా శ్రేయా "విమెన్ ఫిట్‌నెస్ ఇండియా" మ్యాగజైన్ కవర్ పేజీ కోసం చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. అలాంటి మరెన్నో ఫోటోషూట్లతో తన ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌ను క్రియేట్ చేస్తూ, అభిమానులను తనదైన స్టైల్‌లో ఆకట్టుకుంటోంది. సినిమాలు, వెబ్ సిరీస్‌లు, మోడలింగ్ ఫోటోషూట్లు ఇలా అన్ని రంగాల్లో రాణిస్తూ, సోషల్ మీడియాలోనూ క్రేజ్‌ను మళ్లీ మళ్లీ పెంచుకుంటోంది.

## ఇన్నర్ దుస్తులతో సరిపెడుతున్న తెలుగు నటి

కంచె బ్యూటీ ప్రగ్య జైస్వాల్ ఇటీవల కొన్ని క్రేజీ అవకాశాలను అందుకుంది. కానీ తాను ఆశించిన విజయాల్ని అందుకోవడంలో తడబడిన సంగతి తెలిసిందే. ఈ బ్యూటీ చాలా కాలంగా స్టార్ డమ్ కోసం ప్రయత్నిస్తూనే ఉంది.. కానీ అది అందని ద్రాక్షే అయింది. నందమూరి బాలకృష్ణ, సల్మాన్ ఖాన్ లాంటి స్టార్ల సరసన ప్రగ్యకు నటించే అవకాశం లభించింది. కానీ తన ఫేట్ మాత్రం మారలేదు. అయితే ప్రగ్య దీనికి నిరాశచెందక తనవంతు ప్రయత్నాలను విడువడం లేదు. ఇటీవల ప్రగ్య వేడెక్కించే వరుస ఫోటోషూట్లు, వీడియోలను షేర్ చేస్తోంది. సామాజిక మాధ్యమాల్లో అభిమానులతో ముచ్చటిస్తోంది. తాజాగా ప్రగ్య షేర్ చేసిన కొత్త లుక్ యూత్ లో వేగంగా వైరల్ అయింది. ప్రగ్య వైట్ ఫ్రాక్ లో ఎంతో అందంగా కనిపించింది. ఈ లుక్ చూశాక నెటిజనులు రకరకాలుగా కామెంట్ చేస్తున్నారు. ప్రగ్య రతి రాణిని తలపిస్తోందని టూ బోల్డ్ గా ఉందని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. ఈ భామ కేవలం ఇన్నర్స్ తోనే సరిపెడుతోందని కూడా వ్యాఖ్యానించారు. ప్రగ్య జైస్వాల్ నటిస్తున్న తదుపరి సినిమాల వివరాలేవీ వెల్లడి కాలేదు. తెలుగులోను ఈ భామకు బిగ్ గ్యాప్ వచ్చిన సంగతి తెలిసిందే. ముంబైలో నివశిస్తున్న తన స్నేహితురాలు రకుల్ ప్రీత్ తో నిరంతరం కనిపిస్తోంది.

## నడుము వయ్యారంతో నభా.. వ్వాటే స్టన్నింగ్ లుక్

ఇస్మార్ట్ శంకర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన నభా నటేష్.. తన గ్లామర్, స్టైలిష్ లుక్స్ తో నిత్యం అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటారు. ఇక సోషల్ మీడియాలో నభా తరచూ తన లేటెస్ట్ ఫొటోషూట్లు, ట్రిప్ ఫొటోలను షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తూ ఉంటారు. తాజాగా నభా నటేష్ కబినీ ఫారెస్ట్‌లో తీసుకున్న కొన్ని ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు.

నభా ఈ ట్రిప్ గురించి ఇన్‌స్టా పోస్ట్‌లో ఆసక్తికరంగా వివరించారు. "బెంగళూరు మైసూరు కబినీ. మైసూరు రోడ్‌లో తట్టి ఇడ్లీ తినడానికే వెళ్లాను. చివరకు కబినీ చేరిపోయాను." అంటూ సరదాగా కామెంట్ చేశారు. ఈ ఫొటోలో నభా సింపుల్ లుక్‌లో, ప్యాంట్, టాప్ ధరించి స్వేచ్ఛగా, ఆహ్లాదకరమైన ప్రకృతి మధ్యలో క్యూట్ గా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆమె నడుము నాభి అందం హైలెట్ గా నిలిచింది. నభా నటేష్ పోస్ట్ చేసిన ఈ ఫోటోకి నెటిజన్ల నుంచి విశేష స్పందన వచ్చింది. నభా కూల్ లుక్స్, సింప్లిసిటీని ప్రశంసిస్తూ అనేక మంది కామెంట్లు చేస్తున్నారు. నీ గ్లామర్ తో ఎవరికైనా పోటీ ఇవ్వగలవు అంటూ నెటిజన్లు సరదాగా కామెంట్ చేస్తున్నారు. నభా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటం వల్ల ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉంటారు.

నభా గత కొంతకాలం గాయాల వల్ల సినిమాలకు దూరంగా ఉన్నా, ఇప్పుడు మళ్ళీ తన కెరీర్‌ని పునఃప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల విడుదల అయిన డ్యాన్స్ వీడియో కూడా బాగా వైరల్ అయింది. అంతేకాకుండా ప్రస్తుతం 'స్వయంభూ' అనే పీరియాడిక్ సినిమా చేస్తున్న నభా, ఈ సినిమాలో నిఖిల్ సరసన ప్రిన్సెస్ పాత్రలో కనిపించబోతున్నారు.



## లక్కీ బ్యూటీ.. 3 వారాల గ్యాప్ లో 3 సినిమాలు!

మీనాక్షి చౌదరి.. టాలీవుడ్ లో ఇటీవలి కాలంలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు. ప్రస్తుతం ఈ హర్యానా బ్యూటీ చేతి నిండా సినిమాలతో బిజీ బిజీగా గడుపుతోంది. ఓవైపు స్టార్ హీరోల సరసన నటిస్తూనే, మరోవైపు కుర్ర హీరోలకు జోడీగా అలరిస్తోంది. 2024లో ఇప్పటికే 'గుంటూరు కారం', 'సింగపూర్ సెలూన్', 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం(ది గోట్) వంటి చిత్రాలతో సందడి చేసింది. ఇప్పుడు మరో మూడు సినిమాలతో ప్రేక్షకులను పలకరించడానికి రెడీ అయిపోయింది.

మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటించిన 3 తెలుగు సినిమాలు ఒకే సీజన్ లో విడుదలకు సిద్ధమయ్యాయి. ముందుగా మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ కు జోడీగా ఆమె నటించిన "లక్కీ భాస్కర్" చిత్రం దీపావళి కానుకగా అక్టోబరు 31న గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. ఇందులో సావిత్రి అనే మిడిల్ క్లాస్ హౌస్ వైఫ్ క్యారెక్టర్ లో మీనాక్షి కనిపించనుంది. ఇప్పటికే బయటకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ తో జనాల దృష్టిని ఆకర్షించింది. మెగా హీరో వరుణ్ తేజ్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటించిన పాన్ ఇండియా చిత్రం "మట్కా". ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా నవంబరు 14న థియేటర్లలోకి రానుంది. అలానే మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా నటించిన 'మెకానిక్ రాకీ' మూవీలోనూ గ్లార్జియస్ బ్యూటీ హీరోయిన్ పాత్ర పోషించింది. ఇది నవంబరు 22వ తేదీన విడుదల కానుంది. ఇలా మీనాక్షి 3 వారాల గ్యాప్ లో 3 సినిమాలతో ఆడియన్స్ ముందుకు రాబోతుంది.



Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986